జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 8 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :294 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ రె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటకర్తలకు, శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

దీపావళి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం

తుపాను బాధితులకు తక్షణ ఊరట

- మురసు తుపాను నష్టంపై సీఎం సమీక్ష
- రేపటిలోగా నిత్యావసరాల పంపిణీ పూర్తి చేయాలి!
- ఈ నెల 9లోగా పంట నష్టం అంచనాలు పూర్తి చేయాలి..
- 92 శాతం ఉద్యాన పంటల నష్టం అంచనాలు పూర్తి..
- 3.82 లక్షల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ



అమరావతి

మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీని ఆదివారం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం అంచనాలను త్వరితగతిన పూర్తి చేసి, బాధిత రైతులకు తక్షణ సాయం అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మురసు తుపాను కారణంగా దెబ్బతిన్న ఉద్యాన పంటలకు సంబంధించి ఇప్పటివరకు 92 శాతం నష్టం అంచనాలు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వ్యవసాయ పంటల నష్టం అంచనాలను ఈ నెల 9వ తేదీలోగా పూర్తి చేస్తామని తెలిపారు. నష్టం వివరాల నమోదు, - మిగతా 3లో



దక్షిణాదికి బుల్లెట్ రైలు కానుక

- బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు 2 గంటల 10 నిమిషాలే!
- బెంగళూరు--చెన్నై మధ్య 73 నిమిషాలే
- ఏడు హైస్పీడ్ కారిడార్లకు కేంద్రం ప్రతిపాదన
- హైదరాబాద్--చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు
- రూ.16 లక్షల కోట్ల పెట్టుబడుల అంచనా
- 4 వేల కిలోమీటర్ల మేర హైస్పీడ్ నెట్‌వర్క్
- ఐటీ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు భారీ ప్రయోజనం



ప్రజాస్వామ్యానికి బీజేపీ తీవ్ర నష్టం చేసింది..

- వ్యవస్థల పునరుద్ధరణకు సమష్టి కృషి అవసరం: సోనియా గాంధీ
- మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత విమర్శలు..
- ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు..
- ఆత్మకథలో రాజీవ్‌తో అనుబంధం, రాజకీయ ప్రయాణం

ఎమర్జెన్సీపై కీలక వ్యాఖ్యలు..

గాంధీ, నెహ్రూల స్థాయి మోదీకి ఎప్పటికీ రాదు!

- ప్రధాని మోదీపై అభిజీత్ దీప్కే తీవ్ర విమర్శలు..
- 120 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆ మహానేతలతో పోలిక సాధ్యం కాదు..
- ఎస్ఐఆర్‌పై పోరాటం ఆగదని స్పష్టీకరణ



మేం ఓడినా.. ప్రజల మనసులు గెలుచుకున్నాం

చంద్రబాబు గెలిచి నైతికంగా ఓడిపోయారు..

ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపణ..

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తాం



తాడేపల్లి

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి అక్రమాలకు పాల్పడిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. నామినేషన్ల దశ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. చంద్రబాబు ఎన్నికల్లో గెలిచినా నైతికంగా ఓడిపోయారని, తాము ఓటమి పాలైనా ప్రజల మనసులను గెలుచుకున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ తరహాలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపులోనూ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. పలు జిల్లాల్లో ఫలితాలను అడ్డగోలుగా తారుమారు చేస్తున్నారని విమర్శించారు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు చోటుచేసుకున్న పరిణామాలు - మిగతా 3లో



చైనా క్షిపణులకు చెక్ పెట్టేందుకు అమెరికా మాస్టర్‌ప్లాన్

- రెండో ప్రపంచ యుద్ధం నాటి ఎయిర్‌బేస్‌లకు మళ్లీ కళ!
- పసిఫిక్‌లో నాలుగు ఎయిర్‌ఫీల్డ్‌ల విస్తరణకు అమెరికా ప్రతిపాదన
- రెండో ప్రపంచ యుద్ధం నాటి టినియన్ ఎయిర్‌బేస్ కూడా జాబితాలో
- ఏడాదికి 6,080 విమాన కార్యకలాపాలు నిర్వహించే అవకాశం
- ఒక్కో ప్రాంతంలో వెయ్యి మంది సైనికులతో విన్యాసాలు
- చైనా క్షిపణి దాడుల ముప్పును ఎదుర్కొనేందుకు ఏసీఈ వ్యూహం

ఏపీ పరిషత్ పోరులో కూటమి క్లీన్‌స్వీప్!

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం
- జడ్పీటీసీల్లో 273.. ఎంపీటీసీల్లో 5,597 స్థానాలు కైవసం
- వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ.. టీడీపీదే పైచేయి



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కలిసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుకబడింది. శనివారం ఉదయం 8 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది. రాత్రి 9 గంటల సమయానికి రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాల ప్రకారం కూటమి పార్టీలు కలిపి 273 జడ్పీటీసీ, - మిగతా 3లో

చమురు శుద్ధిలో భారత్ దూకుడు

- అమెరికా, యూరప్‌పై వ్యూహాత్మక ఆధిక్యం
- చమురు శుద్ధి సామర్థ్యంలో భారత్‌కు ప్రపంచంలో నాలుగో స్థానం
- ఏడాదికి 267.1 మిలియన్ టన్నుల ప్రస్తుత సామర్థ్యం
- 2030 నాటికి 300 మిలియన్ టన్నుల లక్ష్యం
- ముడి చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారం
- ఆరు నెలల్లో పెట్రోలియం ఎగుమతుల విలువ 27.2 బిలియన్ డాలర్లు



గాలివీడు జడ్పీటీసీ ఎన్నికల్లో చరిత్రాత్మక విజయభేరి!

29,821 వేల మెజారిటీతో రాష్ట్రంలో సరికొత్త చరిత్ర సృష్టించిన సుగవాసి ప్రసాద్ బాబు గారు! చంద్రబాబు పాలన పై నమ్మకం... పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసం... నారా లోకేష్ అభివృద్ధి సంకల్పానికి ప్రజల అఖండ మద్దతు! అన్నమయ్య జిల్లా గాలివీడు మండల జడ్పీటీసీ ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు అఖండ మెజారిటీతో ఘనవిజయం సాధించి, రాష్ట్ర జడ్పీటీసీ ఎన్నికల చరిత్రలో సరికొత్త రికార్డును నెలకొల్పారు.29,821 వేల మెజారిటీతో చరిత్ర తిరగరాసిన ఈ విజయం గాలివీడు ప్రజల అభిమానానికి, నమ్మకానికి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల అహర్నిశల కృషికి నిదర్శనం.

కూటమి ప్రభుత్వ అభివృద్ధికి ప్రజల అఖండ మద్దతు!

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, యువ నాయకులు శ్రీ నారా లోకేష్ గారు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి.గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, యువతకు అవకాశాలు కల్పించాలనే కూటమి ప్రభుత్వ సంకల్పానికి గాలివీడు ప్రజలు తమ ఓటు ద్వారా బలమైన మద్దతు అందించారు.చంద్రబాబు గారి అభివృద్ధి పాలన... పవన్ కళ్యాణ్ గారి ప్రజాసేవా దృక్పథం... లోకేష్ గారి అభివృద్ధి కార్యాచరణ... ఈ విజయానికి ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి.సైకిల్ గుర్తుపై ప్రజలు చూపించిన ఆదరణ... కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ప్రతిబింబం!

ఈ విజయం వెనుక ఒక గొప్ప వారసత్వం... ఒక తండ్రి ఆశయాలు!

ఈ చారిత్రాత్మక విజయాన్ని చూసి గాలివీడు ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ శ్రీ సుగవాసి పాలకొండరాయుడు గారిని స్మరించుకుంటూ భావోద్వేగంతో సంబరాలు జరుపుకుంటున్నారు.ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన పాలకొండరాయుడు గారి ఆశయాలను, సేవా వారసత్వాన్ని ప్రసాద్ బాబు గారు ముందుకు తీసుకెళ్తున్నారని, ఈ ఘనవిజయం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించామని గాలివీడు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల తీర్పు... అభివృద్ధికి పిలుపు!

ఈ విజయం కేవలం ఒక అభ్యర్థి విజయం మాత్రమే కాదు... గాలివీడు మండల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ప్రజలు చూపించిన అపారమైన ప్రేమ, ఆదరణ, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మరింత బాధ్యతతో ముందుకు సాగాలనే సంకల్పానికి ఈ విజయం బలాన్నిస్తోంది. 29 వేల మెజారిటీ... గాలివీడు గర్వం! సుగవాసి ప్రసాద్ బాబు విజయం... ప్రజాభిమానానికి ప్రతీక! కూటమి ప్రభుత్వ అభివృద్ధికి ప్రజల అఖండ మద్దతు.గాలివీడు మండల ప్రజలకు, తెలుగుదేశం పార్టీ



నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు.

చైర్మన్ దంపతులను ఆహ్వానించి అంజన్న మొక్కు తీర్చుకొన్న రామగౌని అభిమాని

గుంతకల్లు నవంబర్ 7 (ప్రజా జ్యోతి): యశోద గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా భాగ్యనగర్ నివాసి రామ గౌని కుటుంబ సభ్యుల అభిమాని రాధాకృష్ణ శనివారం చైర్మన్ యశోద మరియు యువనేత పవన్ గౌడ్, అనిల్ గౌడ్ ను ఆహ్వానించి మొక్కు నేరవేర్చుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే గుంతకల్లు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ కూటమి తరపున బరిలో నిలబడిన యశోద గెలుపొందితే 101 టెంకాయలు కొడతానని హనుమాన్ సర్కిల్లో ఉన్నటు వంటి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ఎదుట భాగ్యనగర్ రాధాకృష్ణ మొక్కు కోవడం జరిగింది. యశోద 6557 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో శనివారం యశోద పవన్ గౌడ్ దంపతులను వారి కుటుంబ సభ్యుల ఆహ్వానించి, స్వామి వారిని దర్శించుకొని మొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పూలుకుంట ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఘన విజయం

పూలుకుంట ఎంపీటీసీ కూటమి అభ్యర్థి లిలిశ్రీమతి పూజారి అంజనమ్మ గారు 1,637 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు

ఎన్నికల ఓట్ల వివరాలు

- మొత్తం పోలైన ఓట్లు: 1,885
- తెలుగుదేశం పార్టీ : 1,748
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ : 111
- నోటా: 15
- చెల్లని ఓట్లు: 11

మెజారిటీ: 1,637 ఓట్లు

ఈ విజయానికి సహకరించిన పూలుకుంట గ్రామ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు.ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.



హజ్రత్ స్వామికి పాతేహలు సమర్పించిన బీసీ ఇందిరారెడ్డి



బనగానపల్లె:నవంబర్ =07 ప్రజాజ్యోతి బనగానపల్లె పట్టణంలోని మటన్ మార్కెట్ ప్రక్కన గల హజ్రత్ మహబూబ్ సుబహాని హజరత్ సయ్యద్ సుల్తాన్ అహ్మద్ కబీర్ ఆశిఖాఅల్లా మషూఖే రిఫాయి జల్స – ఎ – గౌసుల్ రిఫాయియ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఫాతేహాలు సమర్పించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

యాగంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాటసాని ఓబులరెడ్డి





బనగానపల్లె:నవంబర్=07 ప్రజాజ్యోతి బనగానపల్లె నియోజకవర్గం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఈకారిక్రంలో దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,మనోహర్ రెడ్డి,అంబటి రవిరెడ్డి,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,పార్థ సారథి, రెడ్డి,జయ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

క్రిష్టిపాడు ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఘన విజయం

నంద్యాల:దొర్నిపాడు:నవంబర్ =07ప్రజాజ్యోతి క్రిష్టిపాడు ఎంపీటీసీ కూటమి అభ్యర్థి గడ్డం పుల్లయ్య 861 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు

ఎన్నికల ఓట్ల వివరాలు

- మొత్తం పోలైన ఓట్లు: 88%2
- తెలుగుదేశం పార్టీ (టిడిపి): 1057
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ): 134
- నోటా: 16
- చెల్లని ఓట్లు: 16

స్వాతంత్ర్య అభ్యర్థులకు:23

టిడిపికి మెజారిటీ: 861 ఓట్లు

ఈ విజయానికి సహకరించిన క్రిష్టిపాడు గ్రామ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు



హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు.ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

సేవ చేయడానికి ధనవంతులు కావాల్సిన అవసరం లేదు దయగల హృదయం ఉంటే చాలు

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు ఆకలి తీరుద్దం సేవా బృందం పామిడి ఈ సేవా కార్యక్రమాన్ని మీ పత్రికలో ప్రచురించి మానవసేవకు మరింత ప్రోత్సాహం అందించగలరని కోరుతున్నాము. దీపావళి పండుగ సందర్భంగా మానవత్వాన్ని చాటుకున్న ఆకలి తీరుద్దాం సేవా బృందం పామిడి

పామిడి, నవంబర్ 7, 2026, శనివారం:

దీపావళి పండుగ సందర్భంగా పామిడిలోని ఆకలి తీరుద్దాం సేవా బృందం మరోసారి తన సేవా కార్యక్రమం ద్వారా మానవత్వాన్ని చాటుకుంది.ప్రతిరోజూ నిరుపేదలకు, అనాథలకు, అభాగ్యులకు ఆహారం అందిస్తూ ఆకలితో ఉన్నవారి కడుపు నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సేవా బృందం, ఈరోజు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు ఉదయకాల అల్పాహారం అందించింది.పండుగ అంటే కేవలం మన ఇంట్లో దీపాలు వెలిగించుకోవడం మాత్రమే కాదు, ఇతరుల జీవితాల్లో కూడా ఆనందపు వెలుగులు నింపడం అని ఈ సేవా కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, బాధలో ఉన్నవారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే నిజమైన మానవత్వమని బృందం సభ్యులు తెలిపారు. మా సేవా నినాదం మానవ సేవే మాధవ సేవ మీ కుటుంబాల్లో జరిగే పుట్టినరోజులు, వివాహాలు, శుభకార్యాలు, పండుగలు మరియు ఇతర సంతోషకరమైన సందర్భాల్లో నిరుపేదలకు ఆహారం, వస్త్రాలు అందించాలనుకునేవారు ఆకలి తీరుద్దాం సేవా బృందాన్ని సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఒక పూట భోజనం ఎవరికైనా చిన్న సహాయం కావచ్చు. కానీ



ఆకలితో ఉన్నవారికి అది ఎంతో గొప్ప ఆనందం ఆకలి తీరుద్దాం సేవా బృందం, పామిడి. టీం సభ్యులు రిక్షా రాము రిక్షా రంగప్ప శివ కార్తీక్ ఆకలి తీరుద్దాం సేవా బృందం టీం విలేఖరులకు ప్రత్యేక విజ్ఞప్తి: ఈ సేవా కార్యక్రమాన్ని మీ పత్రికలో ప్రచురించి మానవసేవకు మరింత ప్రోత్సాహం అందించగలరని కోరుతున్నాము

రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహణ..

ఎమ్మిగనూరు, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): జేసీ దివాకర్ రెడ్డి వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యం లో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. హైడ్రోపోనిక్స్, వర్మీ కంపోస్ట్, సమగ్ర వ్యవసాయం, సోలార్ ఫార్మింగ్, పుట్టగొడుగులు, తేనెటీగల పెంపకం, మల్చింగ్ తదితర అంశాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేవీకే బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ.. విద్యార్థులు 100 రోజుల పాటు రైతులతో కలిసి మిరప, మొక్కజొన్న, ఉల్లి, మినుము



తదితర పంటల సాగుపై క్షేత్రస్థాయి అనుభవం పొందారని తెలిపారు. కేవీకే ఆధ్వర్యంలో రైతులకు శిక్షణలు, క్షేత్ర సందర్శనలు నిర్వహిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

మండలంలోనే భారీ మెజారిటీ

కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 7 : ఎంతో ఉత్కంఠభరితంగా జరిగిన శ్రీధర వెలేరు ఎంపీటీసీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తాళ్లూరి సురేష్ సంచలన విజయం సాధించారు.ప్రత్యర్థిపై ఏకంగా 895 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొంది మండలంలోనే రికార్డు సృష్టించారు.ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచి తాళ్లూరి సురేష్ హవా కొనసాగింది. ప్రతి రౌండ్ లోనూ భారీ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ప్రత్యర్థి ఓట్లను చిత్తు చేశారు.చివరి రౌండ్ ముగిసేసరికి 895 ఓట్ల మెజారిటీతో విజయం ఖరారయింది.



గ్రామంలో పండుగ వాతావరణం

ఫలితం తెలియగానే శ్రీధర వెలేరు,సీతారామ నగరం గ్రామం లో పండుగను తలపించింది. టీడీపీ శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.నన్ను ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన శ్రీధర వెలేరు,సీతారామనగరం ప్రజల రుణం తీర్చుకుంటానని,ఈ గెలుపు ప్రజల గెలుపు.మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.గ్రామంలో రోడ్లు,తాగునీరు,డ్రైనేజీ,విద్య,వైద్య సౌకర్యాల అభివృద్ధే నా మొదటి లక్ష్యం"అని భావోద్వేగంతో అన్నారు.ఈ విజయం తెలుగుదేశం పార్టీకి మరింత బలాన్ని ఇచ్చిందని,చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని సురేష్ అన్నారు.

వీపనగళ్ల ఎంపీటీసీగా చందాపురం శ్రీలక్ష్మి ఘన విజయం

377 ఓట్ల మెజారిటీతో విజయభేరి



మిడ్తూరు మండలం వీపనగండ్ల గ్రామ ఎంపీటీసీ ఎన్నికల్లో చందాపురం శ్రీలక్ష్మి 377 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఓటర్లు తనపై ఉంచిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనంగా నిలిచింది.శ్రీలక్ష్మి విజయానికి టీడీపీ నాయకులు మనోహర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, సుంకన్నతో పాటు టీడీపీ బైరాపురం ఇంచార్జ్, బూత్ కన్వీనర్ మొల్ల చాకర్ వలి ప్రత్యేకంగా కృషి చేశారు. ఎన్నికల ప్రచారం నుంచి పోలింగ్ వరకు సమన్వయంతో పనిచేస్తూ ఆమె గెలుపులో కీలక పాత్ర పోషించారు.విజయం సాధించిన చందాపురం శ్రీలక్ష్మికి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

తుపాను బాధితులకు తక్షణ ఊరట

-మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయి పరిశీలనలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు.

1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులపై చంద్రబాబు ఆరా తీశారు. మురసు తుపాను ప్రభావంతో 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 7,850 దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మరమ్మతు చేసినట్లు వివరించారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను కారణంగా సుమారు 30 వేల విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని, ప్రస్తుతం అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు వెల్లడించారు.

3.82 లక్షల కుటుంబాలకు నిత్యావసర సరకులు

తుపాను బాధిత కుటుంబాలకు నిత్యావసర సరకుల పంపిణీ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 3.82 లక్షల కుటుంబాలకు సరకులు అందించినట్లు వెల్లడించారు. మిగిలిన కుటుంబాలకు ఆదివారం నాటికి పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించారు.

రైతుబజార్లలో కిలో ఉల్లిపాయలు రూ.35

బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సీఎం సమీక్షించారు. ఉల్లిపాయలు, బియ్యం, పామాయిల్,



కందిపప్పు, గోధుమ పిండి ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతుబజార్ల ద్వారా కిలో ఉల్లిపాయలను రూ.35కే విక్రయిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇందుకోసం 8 వేల క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌లోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

బియ్యం ధరల నియంత్రణకు చర్యలు

బియ్యం ధరలను నియంత్రించేందుకు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులతో చర్చలు జరిపినట్లు అధికారులు వెల్లడించారు. వివిధ రకాల బియ్యాన్ని నిర్ణీత ధరలకు విక్రయించేందుకు వ్యాపారులు అంగీకరించినట్లు తెలిపారు. బీపీటీ సోనా, సాంబ, కేఎన్ఎం రకాల బియ్యాన్ని కిలో రూ.66కు, హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్ రకాలను రూ.76కు, జై శ్రీరామ్ రకాన్ని రూ.82కు, సాధారణ రకం బియ్యాన్ని రూ.47కు విక్రయించేందుకు అంగీకరించినట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన 204 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

రైతుబజార్లలో ధరణి బియ్యం కిలో రూ.50

ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతుబజార్లలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.70 పలుకుతున్న బియ్యాన్ని రైతుబజార్లలో రూ.50కే విక్రయిస్తున్నామని చెప్పారు. బీపీటీ రకం బియ్యాన్ని కిలో రూ.49కు అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 150 కౌంటర్ల ద్వారా 27,430 క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయించగా, 1.03 లక్షల కుటుంబాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

రేషన్ దుకాణాల్లో తక్కువ ధరలకు నిత్యావసరాలు

సామాన్యులకు తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందించేందుకు రేషన్ దుకాణాల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. లీటరు పామాయిల్‌ను రూ.125కు, కిలో కందిపప్పును రూ.100కు, కిలో గోధుమ పిండిని రూ.25కు అందించనున్నట్లు వివరించారు. ధరల నియంత్రణ చర్యలు నిరంతరం కొనసాగించాలని, తుపాను బాధితులకు సహాయక చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీ పరిషత్ పోరులో కూటమి క్లీన్‌స్వీప్!

-మొదటిపేజీ తరువాయి

5,597 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకున్నాయి. ఇందులో టీడీపీ అత్యధిక స్థానాలతో అగ్రస్థానంలో నిలిచింది.

జడ్పీటీసీల్లో టీడీపీ హవా

జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. రాత్రి 9 గంటల వరకు అందిన ఫలితాల ప్రకారం టీడీపీ 229 స్థానాల్లో విజయం సాధించింది. జనసేన 36, బీజేపీ 8 స్థానాలను దక్కించుకున్నాయి. వైసీపీ 20 స్థానాలకే పరిమితమైంది. ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. దీంతో జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది.

ఎంపీటీసీల్లోనూ కూటమిదే పైచేయి

మండల పరిషత్ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలకు భారీ ఆధిక్యం లభించింది. టీడీపీ 4,823 స్థానాలను గెలుచుకోగా, జనసేన 644, బీజేపీ 130 స్థానాలను కైవసం చేసుకున్నాయి. వైసీపీ 1,050 స్థానాలతో వెనుకబడింది. ఇతరులు, స్వతంత్రులు కలిపి కొన్ని స్థానాల్లో విజయం సాధించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాలు కూడా పార్టీల మొత్తం విజయాల గణాంకాల్లో భాగంగా ఉన్నాయి.

70.72 శాతం పోలింగ్ నమోదు

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఈ నెల 5న పోలింగ్ నిర్వహించారు. కొన్ని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఈ నెల 6న పోలింగ్ చేపట్టారు. రాష్ట్రంలో మొత్తం 2.61 కోట్లకు పైగా ఓటర్లు ఉండగా, సుమారు 1.85 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 70.72 శాతం పోలింగ్ నమోదైంది. 2021లో జరిగిన గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 82.51 శాతం పోలింగ్ నమోదు కాగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 62.01 శాతం నమోదైంది.

ఏకగ్రీవాలతో కలిపి భారీ ఆధిక్యం

రాష్ట్రంలో మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ చేపట్టగా, 77 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా 9,821 ఎంపీటీసీ స్థానాల్లో 2,051 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మూడు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. మిగిలిన 7,767 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవాలు, పోలింగ్ ద్వారా వచ్చిన విజయాలతో కూటమి తన బలాన్ని మరింత



పెంచుకుంది.

365 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు

రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో 365 కేంద్రాలను ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఇందుకోసం 9,062 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. 11,002 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 28,692 మంది సహాయక సిబ్బందిని నియమించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపీటీసీ ఎన్నికలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు, జడ్పీటీసీ ఎన్నికలకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలను వినియోగించారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 19,885 మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. సున్నితమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, బాడీ కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టారు.

వైసీపీ అభ్యంతరాలు.. అక్రమాలపై ఆరోపణలు

ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని వైసీపీ ఆరోపించింది. తమ పార్టీ కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లను ఇబ్బందులకు గురిచేశారని, కొన్ని ప్రాంతాల్లో అక్రమాలు జరిగినా అధికారులు పట్టించుకోలేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. అక్రమాలు జరిగిన ప్రాంతాల్లో తిరిగి పోలింగ్ నిర్వహించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే ఓట్ల లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం పర్యవేక్షించింది.

గ్రామీణ రాజకీయాల్లో కూటమికి బలం

మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆధిక్యం సాధించిన కూటమి, ఇప్పుడు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ కూటమి పట్టు పెరిగిందనే సంకేతాలు ఈ ఫలితాల ద్వారా వెలువడ్డాయి. మరోవైపు వైసీపీకి వచ్చిన ఫలితాలు ఆ పార్టీకి రాజకీయంగా సవాలుగా మారాయి. రానున్న స్థానిక సంస్థల రాజకీయాల్లో ఈ ఫలితాలు ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

దక్షిణాదికి బుల్లెట్ రైలు కానుక

న్యూఢిల్లీ: దక్షిణ భారతదేశంలో రైల్వే ప్రయాణ ముఖచిత్రం మారనుంది. ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బెంగళూరు, హైదరాబాద్, అమరావతి, చెన్నై నగరాలను అనుసంధానించే దక్షిణాది బుల్లెట్ రైలు కారిడార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమోదం తెలిపినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. నవంబర్ 1న బెంగళూరు--ముంబై వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వివరాలు ప్రకటించారు. ఈ హైస్పీడ్ రైలు కారిడార్ అందుబాటులోకి వస్తే బెంగళూరు--హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం సుమారు 2 గంటల 10 నిమిషాలకు తగ్గనుంది. బెంగళూరు--చెన్నై మధ్య ప్రయాణానికి కేవలం 73 నిమిషాలే పట్టనుంది. దీంతో ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో కీలకంగా ఉన్న ఈ నగరాల మధ్య రాకపోకలు మరింత వేగవంతం కానున్నాయి. అయితే ప్రాజెక్టు నిర్మాణం, తుది మార్గం, స్టేషన్లు, పనుల ప్రారంభం, పూర్తయ్యే తేదీలపై మరిన్ని అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.

దక్షిణాదిలో హైస్పీడ్ రైలు నెట్‌వర్క్

బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాలను అనుసంధానించడం ద్వారా దక్షిణ భారతదేశంలో సమగ్ర ఆర్థిక ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ నగరాల మధ్య వేగవంతమైన రవాణా సదుపాయాలు ఏర్పడితే ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు మధ్య ఐటీ, స్టార్టప్, ఫార్మా, కార్పొరేట్ రంగాల్లో ఇప్పటికే ఉన్న వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. చెన్నైలోని ఆటోమొబైల్, తయారీ పరిశ్రమలకు బెంగళూరులోని సాంకేతిక, కార్పొరేట్ రంగాలతో వేగవంతమైన అనుసంధానం ఏర్పడుతుంది.



అలాగే హైదరాబాద్ నుంచి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది.

ఏడు హైస్పీడ్ కారిడార్లకు బడ్జెట్‌లో ప్రతిపాదన

2026-27 కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల అభివృద్ధిని కేంద్రం ప్రకటించింది. వీటిని ప్రధాన నగరాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే కనెక్టర్లుగా రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం సుమారు 4,000 కిలోమీటర్ల మేర ఈ కారిడార్లు విస్తరించనున్నాయి. వీటి ద్వారా దాదాపు రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది.

ప్రతిపాదించిన ఏడు కారిడార్లు ఇవే:

ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి ఈ మార్గాల్లో ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంచనా ప్రయాణ సమయాల ప్రకారం పుణె-హైదరాబాద్ మధ్య 1 గంట 55 నిమిషాలు, హైదరాబాద్-చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు, ముంబై-పుణె మధ్య 48 నిమిషాలు, ఢిల్లీ--వారణాసి మధ్య 3 గంటల 50 నిమిషాలు, వారణాసి--సిలిగురి మధ్య 2 గంటల 55 నిమిషాలు పట్టే అవకాశం ఉంది.

ఇప్పటికే నిర్మాణంలో ముంబై--అహ్మదాబాద్ బుల్లెట్ రైలు

భారతదేశపు తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టుగా ముంబై--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం కొనసాగుతోంది. సుమారు 508 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టును గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో రైళ్లు నడిచేలా రూపొందిస్తున్నారు. ఈ మార్గంలో మొత్తం 12 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్‌లో ఎనిమిది స్టేషన్లు ఉండనున్నాయి.

ఆర్థిక రంగానికి కొత్త ఊతం

హైస్పీడ్ రైలు కారిడార్లు అందుబాటులోకి వస్తే నగరాల మధ్య దూరం తగ్గడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. ఉద్యోగ, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులకు కూడా ప్రోత్సాహం లభించనుంది. ముఖ్యంగా హైదరాబాద్--బెంగళూరు మధ్య వేగవంతమైన రైలు కనెక్టివిటీ ఏర్పడితే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత విస్తరించే అవకాశం ఉంది. దక్షిణాదిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి నగరాలు మరింత చేరువ కావడంతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడనున్నాయి.

మేం ఓడినా.. ప్రజల మనసులు గెలుచుకున్నాం



-మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించాయని పేర్కొన్నారు.

అధికారంతో ఎన్నికలు గెలవొచ్చు.. ప్రజల విశ్వాసం కాదు

అధికార బలంతో ఎన్నికల్లో విజయం సాధించవచ్చని, కానీ ప్రజల విశ్వాసాన్ని మాత్రం గెలుచుకోలేరని జగన్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయగలరేమో కానీ, ప్రజల ఆకాంక్షలను అణచివేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎదురైన పరిణామాల నేపథ్యంలో తమ పార్టీ నైతికంగా ప్రజల మద్దతు పొందిందని అభిప్రాయపడ్డారు.

పార్టీ శ్రేణులకు అభినందనలు

ఎన్ని అడ్డంకులు ఎదురైనా, దాడులు జరిగినా, నిర్బంధాలు విధించినా వెనుకడుగు వేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన పార్టీ నాయకులు, కార్యకర్తలను జగన్ అభినందించారు. ముఖ్యంగా మహిళా కార్యకర్తల పోరాట స్ఫూర్తిని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పోరాటాలను మరింత దృఢంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులు, నమ్మకంతో తమ రాజకీయ ప్రయాణం ముందుకు సాగుతుందని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

వైసీపీ కంచుకోటలో టీడీపీ జెండా..
కడప జిల్లాలో కూటమి ప్రభంజనం!



వైసీపీకి కంచుకోటగా భావించే ఉమ్మడి కడప జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో భారీ విజయాలు నమోదు చేసింది. మొత్తం 39 జడ్పీటీసీ స్థానాలకు గానూ 23 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 16 స్థానాలకు 71 మంది అభ్యర్థులు పోటీ పడగా.. 13 చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. జిల్లాలో టీడీపీ 30, భాజపా 3, జనసేన 3 జడ్పీటీసీ స్థానాలను దక్కించుకున్నాయి. వైసీపీ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ టీడీపీ జెండా ఎగిరింది. అక్కడ టీడీపీ అభ్యర్థి భారతి 1,463 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాజంపేట మండలంలో టీడీపీ అభ్యర్థి పోలి సుబ్బారెడ్డి 17,440 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. లింగాల జడ్పీటీసీగా టీడీపీ అభ్యర్థి యమ్మనూరు సరళాదేవి గెలుపొందారు. ఎంపీటీసీ స్థానాల్లోనూ కూటమి ఆధిపత్యం ప్రదర్శించింది. జిల్లాలో 351 ఎంపీటీసీ స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 55 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 30కి పైగా చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. మరికొన్ని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందగా.. అక్కడక్కడ వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు.

పరిషత్ ఎన్నికల్లో ఆసక్తికర ఘటనలు
జగన్ మేనత్త ఊరిలో టీడీపీ..
తోడికోడళ్ల పోరులో జనసేన పైచేయి!



ఎన్టీఆర్ జిల్లా గణపవరంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి విజయం సాధించారు. ఈ గ్రామం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరి, జగన్ మేనత్త విమలమ్మ స్వగ్రామం కావడం గమనార్హం. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నంలో టీడీపీ అభ్యర్థి అరుణ రీకౌంటింగ్ తర్వాత ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. తొలుత ఆరు ఓట్ల తేడా రావడంతో అధికారులు మళ్లీ లెక్కింపు చేపట్టారు. ఫలితం వెలువడిన తర్వాత వైకాపా అభ్యర్థి కౌంటింగ్ కేంద్రం వద్ద బైఠాయించి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చంద్రవరం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి కాట్రూ శ్రీనివాసరావు కేవలం మూడు ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం మాతుమూరు, పాంచాలి ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులుగా పోటీ చేసిన తండ్రి జి.యుగంధర్, కుమార్తె కావ్య గెలుపొందారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెదమల్లంలో తోడికోడళ్ల మధ్య జరిగిన పోరులో జనసేన అభ్యర్థి బోడపాటి మంగదేవి 18 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి 1, 2 ఎంపీటీసీ స్థానాల్లో వైకాపా అభ్యర్థులు తుమ్మ కల్పన, గొడుగుల బంగారాజు గెలుపొందారు. నక్కపల్లి-2 పరిధిలోనే హోంమంత్రి అనిత నివాసం ఉండటం గమనార్హం. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఏఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు సందర్భంగా బ్యాలెట్ బాక్సులో ఓట్లతోపాటు కరపత్రాలు బయటపడ్డాయి. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల బ్యాలెట్ బాక్సుల్లో ఈ కరపత్రాలను గుర్తించారు. గ్రామానికి వెళ్లే రహదారిలో రైల్వే గేటు వద్ద యూ ఆకారంలో అండర్‌పాస్ నిర్మించవద్దని, ప్రధాన రహదారికి అనుసంధానంగా బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థులు వాటిలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ స్పందించాలని కోరారు. తిరుపతి రూరల్ జడ్పీటీసీ స్థానంలో వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి ధనలక్ష్మి తరఫున వారి కుటుంబ సభ్యులు కౌంటింగ్ కేంద్రానికి వచ్చి లెక్కింపును పరిశీలించారు. మరోవైపు పోస్టల్ బ్యాలెట్లలో చెల్లని ఓట్లు భారీగా నమోదయ్యాయి. అల్లూరి జిల్లా అనంతగిరిలో 137 పోస్టల్ ఓట్లకు 91 చెల్లనివిగా తేలాయి.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ఎమ్మిగనూరు, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన...

కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు.

కర్నూలు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్పీ గారు సందర్శించి, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 6 కేంద్రాల్లో కర్నూలులో రెండు కేంద్రాలు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరులో ఒక్కొక్క కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా వ్యవహరించాలని, ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు కోరారు.కర్నూలు ఎస్పీ గారితో పాటు ఎమ్మిగనూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు మధుసూధన్ రావు , చిరంజీవి, రామాంజులు ఉన్నారు.

2029 ఎన్నికల్లోనూ బద్వేల్‌లో టీడీపీ జెండా ఎగురవేస్తాం

- బద్వేల్ టిడిపి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 07 (ప్రజా జ్యోతి)బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని బద్వేల్ టిడిపి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఎన్జీవో కాలనీలోని టిడిపి కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో జరిగినటువంటి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాలను గెలవడం జరిగిందన్నారు. బద్వేల్ ప్రజలకు ఇది శుభ పరిణామం అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారు. అభ్యర్థి విజయం వెనుక నిస్వార్థంగా శ్రమించిన ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తను, కుటుంబాన్ని ఏమాత్రం విస్మరించకుండా , అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతానన్నారు. వైసిపి వాళ్లు మా పార్టీ మీద చేస్తున్న చౌకబారు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.కూటమి ఐక్యతే ప్రజా సంక్షేమానికి బలమైన పునాదన్నారు ప్రజలందరికీ సేవకుడిగా పని చేస్తానని తెలిపారు.రాబోయే 2029 ఎన్నికలలో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాలతో పసికందు కిడ్నాప్ కేసు ఛేదన

ఐదుగురు నిందితుల అరెస్ట్. చిన్నారి సురక్షితం



గుంటూరు నవంబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి) జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన లాలాపేట పోలీసులు రెండు నెలల పసికందు కిడ్నాప్ కేసును ఛేదించారు. తల్లి పక్కన నిద్రిస్తున్న చిన్నారిని అపహరించిన ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి పసికందును సురక్షితంగా రక్షించారు. సంతానం లేని దంపతులు చిన్నారిని పెంచుకోవాలనే ఉద్దేశంతో లక్ష రూపాయల సుపారీ ఇచ్చి కిడ్నాప్‌కు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. గుంటూరు నగరంలోని ఏటుకూరు రోడ్డులో అక్టోబర్ ముప్పైవ తేదీ తెల్లవారుజామున తల్లి పక్కన నిద్రిస్తున్న పసికందును ముగ్గురు వ్యక్తులు అపహరించారు. శ్యామలనగర్‌కు చెందిన శ్రీనివాసరావు, శివపార్వతి దంపతులకు సంతానం లేకపోవడంతో ఈ అపహరణకు పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఆటో డ్రైవర్ పాండు నాయక్, అతని స్నేహితులు శివప్రసాద్ నాయక్, చందు ఈ ఘటనలో పాల్గొన్నట్లు తేలింది.అపహరించిన చిన్నారిని నరసరావుపేట మండలం ముప్పాళ్ల గ్రామానికి తీసుకెళ్లిన దంపతులు అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాల సహాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి పసికందును సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.ఈస్ట్ డీఎస్పీ టీ. సీతారాం పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్‌లో కేసును ఛేదించిన లాలాపేట ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, ఎస్ఐ ఎస్‌కే హసీమ్, డబ్ల్యూఎస్ఐ సీహెచ్ ప్రవీణ, పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

ప్రజా బ్యాలెట్‌ను బద్దలు కొట్టిన ఓటర్!

- సాయంత్రం 4:45 గంటల వరకు ప్రజాజ్యోతి న్యూస్‌కు అందిన తాజా ఫలితాల సమాచారం

- నిన్న మున్సిపల్ పోరులో గిరగిరా.. నేడు పల్లె పోరులో 'ఫ్యాన్' జెట్ స్పీడ్!

- నంద్యాల, గోస్పాడు మండలాల్లో వైసీపీ అధిపత్యం.. అధికార టీడీపీకి గట్టి షాక్

- డోన్, పాములపాడు మండలాల్లో హోరాహోరీ పోరు.. ఆత్మకూరులో కూటమి క్లీన్‌స్వీప్

- శిరివెళ్ల, మహానంది, బండి ఆత్మకూరు, పగిడ్యాలల్లో సైకిల్ జోరు

- శిల్పా సోదరుల హౌస్ అరెస్ట్‌లు, గ్రామ స్థాయి నేతల పెత్తనంపై రాజకీయ వర్గాల్లో హాట్ డిబేట్



నంద్యాల, నవంబర్ =07 (ప్రజాజ్యోతి):- అధికారం చేతిలో ఉన్నా.. అంగబలం, అర్థబలం తోడున్నా.. సామాన్య ఓటర్ నాడిని పట్టడం ఎవరికీ సాధ్యం కాదని నంద్యాల జిల్లా స్థానిక సంస్థల (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయి. ప్రజా బ్యాలెట్‌ను బద్దలు కొడుతూ ఓటర్లు విలక్షణ తీర్పును వెలువరించారు. శనివారం సాయంత్రం 4:45 గంటల వరకు ప్రజాజ్యోతిన్యూస్‌కు అందిన తాజా సమాచారం ప్రకారం, జిల్లా వ్యాప్తంగా ఎన్డీయే కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయదుందుభి మోగించినప్పటికీ, కీలకమైన నంద్యాల నియోజకవర్గ పరిధిలోని నంద్యాల, గోస్పాడు మండలాల్లో మాత్రం ఓటర్ల గుండెల్లో 'ఫ్యాన్' గిరగిరా తిరుగుతున్నట్లు స్పష్టమైంది.

మున్సిపల్ బాటలోనే పల్లె పోరు.. కూటమికి ఊహించని షాక్!

రెండు రోజుల క్రితమే వెలువడిన నంద్యాల మున్సిపల్ ఎన్నికల ఫలితాల సెగ ఇంకా చల్లారకముందే, తాజా ప్రాదేశిక ఫలితాలు అధికార టీడీపీ శిబిరంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మున్సిపల్ పోరులో చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకున్నప్పటికీ, కౌన్సిలర్ స్థానాల్లో వైసీపీ 27 స్థానాలతో పైచేయి సాధించగా, కూటమి 25 స్థానాలకు (టీడీపీ 24, బీజేపీ 1) పరిమితమైంది. సరిగ్గా అదే ట్రెండ్ ఇప్పుడు పల్లె పోరులోనూ పునరావృతమైంది. మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సొంత ఇలాకా అయిన నంద్యాల నియోజకవర్గంలో అధికార పార్టీకి ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. గోస్పాడు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గాను టీడీపీ కేవలం 2 స్థానాలకే పరిమితం కాగా, నంద్యాల మండలంలోని 15 ఎంపీటీసీల్లో కేవలం 6 స్థానాలనే సైకిల్ పార్టీ దక్కించుకోగలిగింది.

కానాల, అయ్యలూరులో వైసీపీ జయభేరి.. శిల్పా నివాసంలో సంబరాలు నంద్యాల మండలంలోని కానాల ఎంపీటీసీ-1లో వైసీపీ అభ్యర్థి ఉసేనీ పాణ్యం దూదేకుల, కానాల-2లో భాష్యం సుజాత ఘన విజయం సాధించారు. అలాగే బిల్లేలాపురంలో వైసీపీ 52 ఓట్ల మెజారిటీతో, అయ్యలూరు-1లో 224 ఓట్లతో, అయ్యలూరు-2లో 159 ఓట్ల మెజారిటీతో జయకేతనం ఎగురవేసింది. మరోవైపు, కౌంటింగ్ వేళ మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఇంటిని భారీ బలగాలతో చుట్టుముట్టడంపై వైసీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజా తీర్పును ఆపలేరని శిల్పా సోదరులు స్పష్టం చేశారు. ఫలితాల వెల్లడితో శిల్పా రవి నివాసానికి వైసీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి సంబరాలు జరుపుకున్నారు.

డోన్, పాములపాడు మండలాల్లో రసపత్తర పోరు! డోన్ మండలంలో వెలువడిన 7 ఎంపీటీసీ స్థానాల తుది ఫలితాల్లో టీడీపీ 4, వైసీపీ 3 స్థానాలు గెలుచుకుని సమవుజ్జీలుగా నిలిచాయి:

- డోన్ మండలం : దేవరపల్లిలో టీడీపీ అభ్యర్థి శిలబోయిన వెంకటేశ్వర్లు 1,341 ఓట్ల భారీ మెజారిటీతో, కమలాపురంలో ఎ.బాలమ్మ (851), ఓబులాపురంలో వాల్మీకి వెంకటలక్ష్మి (520), ఎద్దుపెంటలో తమ్మూరు రసూల్ బీ (204 మెజారిటీ) గెలుపొందారు. వైసీపీ తరపున కామగానికుంట్లలో ముత్యాల శ్రీనివాసులు (1,398), చనుగొండ్లలో అల్లీపీర బద్వల (702), ఉంగరానిగుండ్లలో భారతి గొల్ల (275 మెజారిటీ) విజయం సాధించారు.

- పాములపాడు మండలం: ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలనం సృష్టించారు. వానాల ఎంపీటీసీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి 274 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, జూటూరు-1 (100), ఇస్కాల (469), భానుముక్కల (253 మెజారిటీ) స్థానాల్లో టీడీపీ విజయం సాధించింది. ఎర్రగూడూరులో వైసీపీ 427 ఓట్లతో, మిట్టకందాలలో 71 ఓట్ల మెజారిటీతో జయభేరి మోగించింది.

ఆత్మకూరులో కూటమి క్లీన్‌స్వీప్.. పగిడ్యాల, శిరివెళ్ల, మహానందిలో సైకిల్ హవా

- ఆత్మకూరు మండలం: కూటమి 10కి 10 స్థానాలు కైవసం చేసుకుంది. సిద్దాపురం (809), కురుకుంద (102), కురుకుంద-2 (307), ముష్టిపల్లి (302), పిన్నాపురం (178), శ్రీపతిరావుపేట (903), క్రిష్ణాపురం (217), నల్లకాలువ (149), కరివేన (175 మెజారిటీ) స్థానాల్లో టీడీపీ గెలుపొందగా, వడ్లరామాపురంలో జనసేన అభ్యర్థి కర్నాటి లక్ష్మీదేవి విజయం సాధించారు.

- పగిడ్యాల మండలం: నెహ్రూనగర్-1లో బరిగేల మహాలక్ష్మి (214 మెజారిటీ), నెహ్రూనగర్-2లో తలారి అనురాధ (503), లక్ష్మాపురంలో యనముల దానమ్మ (198)తో పాటు కొత్త మచ్చుమర్రి, పాత మచ్చుమర్రి స్థానాల్లో టీడీపీ విజయం సాధించగా, సంకిరేనిపల్లెలో వైసీపీ 154 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది.

- శిరివెళ్ల మహానంది: శిరివెళ్ల మండలంలో ఎర్రగుంట్ల-1 (2,012 మెజారిటీ), శిరివెళ్ల-4 (1,924), కోటపాడు (1,981), శిరివెళ్ల-5 (1,784), గుండంపాడు (909), చెన్నూరు (1,754), జీనెపల్లె (1,003) స్థానాల్లో టీడీపీ జయకేతనం ఎగురవేయగా, గుంప్రమాన్‌దిన్నె (1,103), బోయలకుంట్ల (1,392), గంగావరం (380) స్థానాల్లో వైసీపీ గెలుపొందింది. మహానంది మండలంలో యూ.బొల్లవరం (256), సీతారామపురం (246), బుక్కాపురం (736), మసీదుపురం (184), తిమ్మాపురం-2 (270) స్థానాల్లో టీడీపీ గెలుపొందగా, తమ్మడపల్లెలో వైసీపీ (310 మెజారిటీ) విజయం సాధించింది. బండి ఆత్మకూరులో 4 స్థానాలు టీడీపీ, 2 స్థానాలు వైసీపీ దక్కించుకున్నాయి.

టీడీపీలో అంతర్మథనం.. గ్రామ స్థాయి పెత్తనమే కొంపముంచిందా?

అధికారంలో ఉండి కూడా నంద్యాల, గోస్పాడు మండలాల్లో టీడీపీ చతికిలపడటంపై పార్టీ సీనియర్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పెద్దాయన గెలుపు కోసం శ్రమించిన తమపై, పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ స్థాయి నాయకులు పెత్తనం చెలాయించడమే ఈ పరాజయానికి ప్రధాన కారణమని వారు మండిపడుతున్నారు. అధిష్టానం తక్షణమే దృష్టి సారించకపోతే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లోనూ భారీ మూల్యం తప్పదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు మిగిలిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ తుది ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ముందస్తు గుర్తింపు క్యాన్సర్‌కు సరైన పరిష్కారం

జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నారాయణ చారిటబుల్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం



గుంతకల్లు నవంబర్ 7 (ప్రజా జ్యోతి): క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు ముందస్తుగా వ్యాధిని గుర్తించి ప్రాణాలను కాపాడే ఉద్దేశ్యంతో, జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నారాయణ చారిటబుల్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని శనివారం గుంతకల్లు పట్టణంలోని ధర్మవరం గేట్ సమీపంలో ఉన్న స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా ఎఫ్ బీ ఎస్,పీపీబిఎస్ షుగర్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత వైద్యుల సంప్రదింపు సేవలు అందించారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు రిటైర్డ్ ఎమ్మార్వో ఈవో రాముడు తన పుట్టినరోజు సందర్భంగా స్వయంగా ఆర్థిక సహకారం అందించా రు. తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో జరుపుకుం టూ పేదలు, అవసరమైన ప్రజల ఆరోగ్య సేవలకు చేయూత అందించడం అభినందనీయమని ట్రస్టు ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఆర్.నారాయణ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్యమే నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సేవలు అందించడం తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యాల లో ఒకటని పేర్కొన్నారు. అనంతరం ఈవో రాముడు కి ట్రస్ట్ తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాం క్షలు తెలియజేస్తూ, ఆరోగ్య సేవలకు ఆర్థిక సహకారం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కల్పించడం, ఉచిత వైద్య సేవలు అందించడం, ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సేవా లక్ష్యం అని నారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నారాయణ నాయక్, నారాయణరెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిన్న చిన్న చెరువులో కాలు జారీ పడ్డ కార్తీక్ ఆచూకీ తెలియలేదు





చెరువు కట్ట దగ్గర కు వెళ్లి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకొన్న నూతన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బాబన్

నంద్యాల:నవంబర్=07 ప్రజాజ్యోతి శుక్రవారం నంద్యాల చెరువు కట్ట పంప్ హౌస్ దగ్గర చెట్ల దేవర (మొక్కుబడి) పండగ చేస్తున్న నంద్యాల సరస్వతి నగర్ గిరిబాబు జమ్మక్కల కుమారుడు కార్తీక్ అనే అబ్బాయి చెరువులో దిగి కనపడకుండా పోయాడు కాలుజారి చెరువులోపడ్డాడా లేక ఇంక్క ఎమైనఅయినదా అబ్బాయి ఆచూకీ ఇంతవరకు తెలియలేదు చెరువులో లభించలేదు ఈ విషయం తెలుసుకున్న నంద్యాల నూతన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బాబన్ ఈరోజు ఉదయం హుటాహుటిన వెళ్లి అక్కడి వారి యొక్క బంధువులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను పూర్తిగా సమీక్షించి సంబంధిత అధికారులకు తెలియజేయడమై నది చనిపోయిన కార్తీక్ అనేఅబ్బాయి వయసు 17 సంవత్సరాలు వాళ్ళ అమ్మ నాన్నలు నంద్యాల సరస్వతి నగర్ లో నివసిస్తూ ఉండేవారు నిన్న జరిగిన ఒక ఫంక్షన్ సందర్భముగా పంప్ హౌస్ దగ్గర చెరువులో దిగి ప్రమాదము కొని తెచ్చుకోవడం అయినది అక్కడ చూసిన కొందరు వ్యక్తులు వెంటనే అబ్బాయి ఆచూకీ కోసం ప్రయత్నించిన ఆచూకీ లభించలేదు వారి అమ్మానాన్నలు అబ్బాయి కార్తీక్ ఆచూకీ కొరకు వేచి చూస్తూ ఆవేదన వ్యక్తం చేశారు

కాలుష్య రహిత దీపావళి ప్రకృతికి మేలు

సకల జనుల సంతోషమే దీపావళి

ప్రకృతిని కాపాడాలి పచ్చని సమాజం మొలకెత్తాలి

సందడిగా దీపావళి సంబరాలు

శ్రీ ఆదిత్య స్కూల్ లో ముందస్తు వేడుకలు

ప్రిన్సిపల్ కడియాల వెంకట రాజ్యలక్ష్మీ, కరెస్పాండెంట్ వెంకట్





ఎటపాక, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): ప్రకృతిని కాపాడటం, పచ్చని సమాజాన్ని స్థాపించడమే దీపావళి పరమార్థం అని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ కడియాల వెంకట రాజ్యలక్ష్మీ, కరెస్పాండెంట్ వెంకట్ అన్నారు. ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణంలో ముందస్తు దీవాలి వేడుకలు శనివారం సందడిగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు రంగురంగుల పూలతో ఆకట్టుకునేలా ఆకృతిని తయారు చేసి అందులో ప్రమిదలు ఏర్పాటు చేశారు. అలా మధ్యలో వేసిన అందమైన రంగోలీ, దీపాల అలంకరణ వేడుకకు మరింత శోభ తెచ్చింది అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకోసం విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, చేతులు జోడించి ప్రార్థన చేస్తూ కనువిందు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దీపాలు వెలిగించివేసి, పాటలు, నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దీపావళి అంటే చీకటిపై వెలుగు విజయానికి ప్రతీక అని, విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా తెలుసుకోవాలని అన్నారు. వేడుకల్లో అద్భుతంగా పాల్గొన్న విద్యార్థులను ఆయన కొనియాడుతూ అభినందించారు. పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి,,నాగేంద్రమ్మ, జయంతి, వాసవి, వెంకటలక్ష్మి, శివాదేవి, శ్రీనివాసరావు, ఇమాన్సి, శిరీష, ఆస్మా, స్వాతి, సంధ్య, నాగేశ్వరరావు, ప్రసన్న, శ్రీను ఎస్. శిరీష, బేబీ, మంగ, ఖతిజా విద్యార్థులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో పులకించనున్న ఎర్రమల కొండలు

కార్తీక మాసోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన యాగంటి క్షేత్రం

ఈ నెల 10 నుంచి డిసెంబర్ 8 వరకు వైభవంగా మాసోత్సవాలు

నవంబర్ 24న నేత్రపర్వంగా కార్తీక లక్ష దీపోత్సవం

మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలతో భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు

బనగానపల్లె :నవంబర్= 07 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని సుందరమైన ఎర్రమల కొండల నడుమ వెలసిన దక్షిణ కాశీ, ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం కార్తీక మాసోత్సవాలకు ముస్తాబైంది. హరిహర బుక్కరాయల కాలం నాటి చారిత్రక వైభవం, నిరంతరం పరిమాణం పెరిగే స్వయంభూ నంది అద్భుతాలు నెలకొన్న ఈ పుణ్యధామం ఈ నెల 10 నుంచి డిసెంబర్ 8 వరకు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లనుంది.

నవంబర్ 24న కనులవిందుగా లక్ష దీపోత్సవం

కార్తీక మాసంలో అత్యంత విశిష్టమైన కార్తీక సోమవారాలు (నవంబరు 16, 23, 30, డిసెంబర్ 7) క్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా నవంబరు 24న వచ్చే కార్తీక పౌర్ణమి నాడు ఆలయ ప్రాంగణంలో "కార్తీక లక్ష దీపోత్సవం" కనులవిందుగా సాగనుంది. కోనేరు పరిసరాలు, ఆలయ ప్రాకారాలు వేలాది ప్రమిదల కాంతులతో వెలిగిపోనున్నాయి.

భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక వసతులు: ఆలయ ఈవో, చైర్మన్

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సర్వసన్నద్ధమయ్యారు. ఏర్పాట్లపై ఆలయ ఈవో పాండురంగా రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి మాట్లాడుతూ:

క్యూలైన్లు తాగునీరు: రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ బారికేడ్లు, నిరంతర శుద్ధ జల సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

మహా ప్రసాద వితరణ: ప్రత్యేక సోమవారాలు, పర్వదినాల్లో అన్నదాతల సహకారంతో భక్తులందరికీ నిరంతర అన్నదానం, ప్రసాద వితరణ ఉంటుంది.

విద్యుద్దీపాలంకరణ: ఆలయ గోపురాలు, ప్రాకారాలు, కొండ పరిసరాలు ఆకర్షణీయమైన రంగురంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు.స్వామివారి దర్శనానికి తరలివచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని, తృప్తితో తిరిగి వెళ్లేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

క్షేత్ర విశిష్టత:

ం అగస్త్య మహర్షి తపస్సుతో పావనమైన యాగంటి క్షేత్రంలో పరమశివుడు లింగరూపంలో కాకుండా శ్రీ ఉమామహేశ్వరుడిగా విగ్రహరూపంలో దర్శనమివ్వడం ఇక్కడి ప్రత్యేకత. అంతేకాకుండా యుగాంతం నాటికి రంకె వేస్తుందని భావించే నంది విగ్రహం జీవకళతో పరిమాణం పెరుగుతుండటం దేశవ్యాప్తంగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.









ఎంపీటీసీ విజేతలకు హిందూపురం మండలం టిడిపి కన్వీనర్ హెచ్ ఎన్ రాము అభినందనలు



హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ నవంబర్ 07: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన అభ్యర్థులకు టీడీపీ నాయకులు హిందూపురం మండలం టిడిపి కన్వీనర్ హెచ్ ఎన్ రాము హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు ప్రజాస్వామ్య ఎన్నికల్లో ప్రజలు అందించిన తీర్పు పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూటమి శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎన్నికల్లో విజయం సాధించడం ఒక బాధ్యతగా భావించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విజేతలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ అధిష్ఠానం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు కార్యకర్తల సమష్టి కృషి ప్రజల మద్దతుతో సాధించిన ఈ విజయం పార్టీకి మరింత ఉత్సాహాన్ని అందించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు హిందూపురం మండలం టిడిపి కన్వీనర్ హెచ్ ఎన్ రాము పేర్కొన్నారు

తూమకుంటలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ముబారక్ ఘన విజయం



హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: నవంబర్ 07: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:హిందూపురం మండలం తూమకుంట గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన ముబారక్ విజయం సాధించారు విజయం అనంతరం ఆయన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తన విజయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మధుమతిరెడ్డి ముబారక్ కి శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి రెడ్డి చంద్ర శ్రీదర్ రెడ్డి అన్వర్ దాదు మౌలా ఉదయ్ నరేంద్ర షబ్బీర్ తౌసీఫ్ మంజు తదితరులు పాల్గొన్నారు

జి.కొండూరు 2వ సెగ్మెంట్ నుండి ఎంపీటీసీగా పోటీ చేసిన ఉయ్యూరు అను రాధిక కు పట్టం కట్టిన ఓటర్లు....!!





జి.కొండూరు :(సెప్టెంబర్ 07,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): మండల కేంద్రమైన జి.కొండూరు 2వ సెగ్మెంట్ నుండి తెలుగుదేశం పార్టీ నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా ఉయ్యూరు అనురాధికా పోటీ చేయగా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కందుల నాగమణి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ పోటీలో కందుల నాగమణి పై తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉయ్యూరు అనురాధిక 424 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉయ్యూరు అనురాధిక గెలుపు కోసం టిడిపి నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని,అంకేం సురేష్, టిడిపి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరరావు (బుల్లి), బాదినేని సీతారామరాజు,నక్కనబోయిన తిరుపతిరావు, అలాగే పలువురు టిడిపి నేతలు అనురాధికాకు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసి గట్టిగా గెలుపుకు కృషి చేశారు.2 వ సెగ్మెంట్ అన్ని వర్గాల ప్రజలు ఓటర్లు పార్టీలకు అతీతంగా ఉయ్యూరు అను రాధిక ఓట్లు వేసి 424 మెజార్టీతో తెచ్చి పెట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి ఉయ్యూరు అనురాధిక పత్రిక ముఖంగా మాట్లాడుతూ.. తాను ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన విజయానికి కృషి చేసిన 2 వ సెగ్మెంట్ ఓటర్లు మహనీయులకు పేరు...పేరునా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ముఖ్యంగా తనకు ఎంపీటీసీ టికెట్ రావడానికి దోహదపడిన నా గెలుపు కృషి చేసిన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి పాదాభివందనాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఘనంగా మెక్షత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





కోవెలకుంట్ల:నవంబర్=07 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో శనివారం సోముల వెంకటేశ్వర రెడ్డి సోమల వనజా రెడ్డి గారి ముద్దుల కుమారుని 4 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమంలో ముందుగా మెక్షత్ రెడ్డి తాతయ్య సోముల వెంకటరామిరెడ్డి ముద్దుల మనవడిని తో కేక్ కట్ చేయించి కేకును తినిపించడం జరిగినది అనంతరం తన మనవడు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఎదగాలని దీవించారు. పుట్టినరోజుకు హాజ రైనా బంధుమిత్రులు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు భోజనాల అనంతరం కేక్ తినిపించి అక్షంతలు వేసి దీవించారు.

నందవరం కంచ కోట గా ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం : 17 స్థానాలకు గాను 15 చోట్ల ఘన విజయం!



నందవరం జడ్పీటీసీ అభ్యర్థి మఠం అక్క మహాదేవి 4469 మెజార్టీతో అదిక్యం గెలుపొందారు

నందవరం, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): నందవరం మండలం కంచుకోట గా మరోసారి ఎంపీటీసీ స్థానాల్లో గణ విజయం సాధించింది టిడిపి పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

మండల పరిషత్ పీఠాన్ని క్లీన్‌స్వీప్‌తో కైవసం చేసుకున్న తెలుగుదేశం పార్టీ

ఎమ్మిగనూరు కౌంటింగ్ కేంద్రం వద్ద అధికారిక తుది నివేదిక (ప్రొఫార్మా 8-ూ) విడుదల చేసిన ఎన్నికల అధికారులు

నందవరం మండల ప్రజా పరిషత్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అపూర్వ ప్రభంజనం సృష్టించింది. శనివారం ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కౌంటింగ్ కేంద్రంలో మండలంలోని మొత్తం 17 ఎంపీటీసీ స్థానాల ఓట్ల లెక్కింపు పూర్తయి తుది ఫలితాలు అధికారికంగా వెలువడ్డాయి. మండలంలో ఏకంగా 15 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించి మండల పరిషత్ పీఠాన్ని తిరుగులేని రీతిలో కైవసం చేసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం ఒకే ఒక్క స్థానానికి పరిమితం కాగా, మరో స్థానంలో స్వతంత్ర అభ్యర్థిని విజయం సాధించారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనాథ్ రెడ్డి పూర్తి ఫలితాల సమగ్ర నివేదికను (ప్రొఫార్మా 8-ూ) అధికారికంగా విడుదల చేశారు.

మండలంలోని మొత్తం 17 ఎంపీటీసీ స్థానాల అధికారిక తుది ఫలితాలు:

1. ఇబ్రహీంపురం (టీడీపీ విజయం):
విజేత: బి. పారిజాత (టీడీపీ) -- 1,392 ఓట్లు
సమీప ప్రత్యర్థి: కురువ కోటేశ్వరమ్మ (వైఎస్సార్సీపీ) -- 1,031 ఓట్లు
ఇతరులు: చాకలి పెద్ద అయ్యమ్మ (జనసేన) -- 350 ఓట్లు
మెజారిటీ: 361 ఓట్లు

2. పెద్ద కొత్తిలి (టీడీపీ విజయం):
విజేత: గొల్ల పెద్ద సోమన్న (టీడీపీ) -- 1,046 ఓట్లు
సమీప ప్రత్యర్థి: జి. కోనప్ప (వైఎస్సార్సీపీ) -- 966 ఓట్లు
మెజారిటీ: 80 ఓట్లు

3. మాచాపురం (స్వతంత్ర అభ్యర్థిని విజయం):
విజేత: హుస్సేనమ్మ (ఇండిపెండెంట్) -- 1,036 ఓట్లు
సమీప ప్రత్యర్థి: పడమటిగిరి అనసూయమ్మ (వైఎస్సార్సీపీ) -- 1,001 ఓట్లు
ఇతరులు: మఠం హైమావతి (బీజేపీ) -- 233 ఓట్లు
మెజారిటీ: 35 ఓట్లు

4. హోలహర్వి-1 (టీడీపీ విజయం):
విజేత: బోయ రాఘవేంద్ర (టీడీపీ) -- 1,233 ఓట్లు
సమీప ప్రత్యర్థి: బి. శ్రీనివాసులు (వైఎస్సార్సీపీ) -- 701 ఓట్లు
ఇతరులు: భీమయ్య (బీజేపీ) -- 20 ఓట్లు
మెజారిటీ: 532 ఓట్లు

5. హోలహర్వి-2 (టీడీపీ విజయం):



విజేత: బోయ శ్రీనివాసులు (టీడీపీ) -- 1,207 ఓట్లు
సమీప ప్రత్యర్థి: నరసరాజు (వైఎస్సార్సీపీ) -- 830 ఓట్లు
మెజారిటీ: 377 ఓట్లు

6. ముగతి-1 (టీడీపీ విజయం):
విజేత: టి. నాగరత్నమ్మ (టీడీపీ) -- 896 ఓట్లు
సమీప ప్రత్యర్థి: షైనాజ్ బీ పింజారి (వైఎస్సార్సీపీ) -- 728 ఓట్లు
ఇతరులు: మాబి నాని (సీపీఐ) -- 34 ఓట్లు
మెజారిటీ: 168 ఓట్లు

7. ముగతి-2 (టీడీపీ విజయం):
విజేత: మసిపోగు ఈరన్న (టీడీపీ) -- 884 ఓట్లు
సమీప ప్రత్యర్థి: ఎం. నర్సప్ప (వైఎస్సార్సీపీ) -- 789 ఓట్లు
మెజారిటీ: 95 ఓట్లు

8. నందవరం-1 (టీడీపీ విజయం):
విజేత: బోయ వీరేష్ (టీడీపీ) -- 1,128 ఓట్లు
సమీప ప్రత్యర్థి: లింగమూర్తి (వైఎస్సార్సీపీ) -- 509 ఓట్లు
ఇతరులు: గవ్వల నారాయణ (ఇండిపెండెంట్) -- 153 ఓట్లు, దేవళ్ల నాగరాజు (ఇండిపెండెంట్) -- 54 ఓట్లు
మెజారిటీ: 619 ఓట్లు

9. నందవరం-2 (టీడీపీ విజయం):
విజేత: నాగలక్ష్మి (టీడీపీ)లిలి -- 971 ఓట్లు
సమీప ప్రత్యర్థి: చుక్క గిడ్డెమ్మ (వైఎస్సార్సీపీ) -- 718 ఓట్లు
తరులు: ధర్మపురం జయలక్ష్మి (ఇండిపెండెంట్) -- 102 ఓట్లు
మెజారిటీ: 253 ఓట్లు

10. నందవరం-3 (టీడీపీ విజయం):
విజేత: యస్ లలితమ్మ (టీడీపీ) -- 1,173 ఓట్లు
సమీప ప్రత్యర్థి: పరంపోగు మాణిక్యమ్మ (వైఎస్సార్సీపీ) -- 628 ఓట్లు
ఇతరులు: పరంపోగు ఉషారాణి -- 92 ఓట్లు, ఎం. కమల మొహిద్దీన్ -- 88 ఓట్లు, పరంపోగు మనోజమ్మ -- 23 ఓట్లు
మెజారిటీ: 545 ఓట్లు

11. నాగలదిన్నె-1 (టీడీపీ విజయం):
విజేత: మునాఫ్ నబిల్లా (టీడీపీ)లిలి -- 962 ఓట్లు
సమీప ప్రత్యర్థి: పెద్ద ఈరన్న (వైఎస్సార్సీపీ) -- 437 ఓట్లు
ఇతరులు: గడిగే ఎల్లెష్ (సీపీఎం) -- 48 ఓట్లు, ఎస్. మహబూబ్ బాషా (కాంగ్రెస్) -- 19 ఓట్లు
మెజారిటీ: 525 ఓట్లు

12. నాగలదిన్నె-2 (టీడీపీ విజయం):
విజేత: ఎలీషమ్మ (టీడీపీ) -- 727 ఓట్లు
సమీప ప్రత్యర్థి: లూథియా అలియాస్ యు. లక్ష్మి (వైఎస్సార్సీపీ) -- 716 ఓట్లు
మెజారిటీ: 11 ఓట్లు

13. కనకవీడు-1 (టీడీపీ విజయం):
విజేత: దానమ్మ (టీడీపీ) -- 1,053 ఓట్లు
సమీప ప్రత్యర్థి: కొమ్ము చిట్టెమ్మ (వైఎస్సార్సీపీ) -- 934 ఓట్లు
మెజారిటీ: 119 ఓట్లు



14. కనకవీడు-2 (వైఎస్సార్సీపీ విజయం):
విజేత: శేకమ్మ (వైఎస్సార్సీపీ) -- 800 ఓట్లు
సమీప ప్రత్యర్థి: గీతా బాయి (టీడీపీ) -- 744 ఓట్లు
మెజారిటీ: 56 ఓట్లు

15. గురజాల (టీడీపీ విజయం):
విజేత: చార్లెస్ (టీడీపీ) -- 1,196 ఓట్లు
సమీప ప్రత్యర్థి: పి. జాన్ (వైఎస్సార్సీపీ) -- 1,107 ఓట్లు
ఇతరులు: మాదిగ దేవదాస్ (సీపీఎం) -- 53 ఓట్లు
మెజారిటీ: 89 ఓట్లు

16. టి. సోమలగూడూరు (టీడీపీ విజయం):
విజేత: బి.కె. పెద్ద తిమ్మప్ప (టీడీపీ) -- 1,568 ఓట్లు
సమీప ప్రత్యర్థి: ఈరన్న బోయ (వైఎస్సార్సీపీ) -- 1,271 ఓట్లు
మెజారిటీ: 297 ఓట్లు

17. పొనకలదిన్నె (టీడీపీ విజయం):
విజేత: గొల్ల రాధమ్మ (టీడీపీ) -- 562 ఓట్లు
సమీప ప్రత్యర్థి: మిరపకాయల కొండమ్మ (వైఎస్సార్సీపీ) -- 406 ఓట్లు
మెజారిటీ: 156 ఓట్లు

పార్టీల వారీగా స్థానాల సంఖ్యాబలం:
తెలుగుదేశం పార్టీ (టీడీపీ): 15 స్థానాలు
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ): 01 స్థానం
స్వతంత్రులు (ఇండిపెండెంట్): 01 స్థానం
మొత్తం ఎంపీటీసీ స్థానాలు: 17

మండలంలో 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో టీడీపీ జయకేతనం ఎగురవేయడంతో కౌంటింగ్ ప్రాంగణం వెలుపల పండుగ వాతావరణం నెలకొంది. మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠాన్ని టీడీపీ ఏకపక్షంగా దక్కించుకోనుండటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనాథ్ రెడ్డి గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఆచార్య రంగా విగ్రహావిష్కరణ

బాపట్లలో ఘనంగా జయంతి వేడుకలు

రైతు హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు రంగా

బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ ప్రాంగణం విగ్రహావిష్కరణలో నివాళులర్పించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల నవంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) రైతాంగ హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య ఎన్.జి. రంగా ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. ఆచార్య రంగా 126వ జయంతి సందర్భంగా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఇరువురు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ.రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి పునాది అనే బలమైన విశ్వాసంతో ఆచార్య రంగా పనిచేశారని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి విదేశాల్లో అవకాశాలు ఉన్నప్పటికీ, స్వదేశానికి తిరిగివచ్చి రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాటం సాగించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. నిడుబ్రోలులో రైతుల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి వారికి రాజకీయ, ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించిన దార్శనికుడని కొనియాడారు.దాదాపు ఆరు దశాబ్దాల పాటు పార్లమెంటులో ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో వినిపించిన ఘనత రంగా సొంతమన్నారు. రైతులకు సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయానికి గౌరవప్రదమైన స్థానం కల్పించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రతినిధిగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు పాల్గొని ఆచార్య రంగా సేవలను స్మరించుకున్నారు.

ఏసీపీ కిరణ్ కుమార్, ఆయన తండ్రి తిరుమలాచార్యుల జన్మదిన వేడుకలు

వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు, స్వీట్ల పంపిణీ



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 07 (ప్రజా జ్యోతి) తెలంగాణ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ కిరణ్ కుమార్, ఆయన పితృమూర్తి తిరుమలాచార్యుల జన్మదినాన్ని పురస్కరించుకుని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం, బద్వేల్ బంధం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక కేక్ కట్ చేసి ఏసీపీ కిరణ్ కుమార్, తిరుమలాచార్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కిరణ్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారని కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, తండ్రీకొడుకులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవాధ్యక్షులు కేవీ సుబ్బారావు, కార్యదర్శి సీవీ నాగేశ్వరరావు, కోశాధికారి పబ్బతి చంద్రశేఖర్, సలహాదారు తుమ్మలపెంట సురేష్ బాబు, కమిటీ సభ్యులు యాదాల్ల కృష్ణమూర్తి, సముద్రాల పుల్లయ్య, జొన్నలగడ్డ సుధాకర్, దేవతి వెంకట సుబ్బారావు, కొలిశెట్టి సుబ్బారావు, పబ్బతి చక్రపాణి, బండారు సురేష్ బాబు, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలపై రెవెన్యూ అధికారుల దాడులు

అనుమతులు లేవంటూ దుకాణాలను మూసివేసిన రెవెన్యూ అధికారులు



కోవెలకుంట్ల: నవంబర్ =07 ప్రజాజ్యోతి కోవెలకుంట్ల పట్టణంలో దీపావళి సందర్భంగా అనుమతులు లేకుండా అక్ర మంగా నిర్వహిస్తున్న ఎనిమిది బాణసంచా దుకాణాలను సీజ్ చేసిన తహసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా దుకాణాలను నిర్వహిస్తున్న నిర్వా హకులపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్న రెవెన్యూ అధికారి పవన్ కుమార్ రెడ్డి

వైకాపా అభ్యర్థి వేములకొండ విష్ణు చేతిలో... టిడిపి అభ్యర్థి పజ్జురు నాగరాజు ఓటమి...

జి.కొండూరు :(సెప్టెంబర్ 07,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): మండల కేంద్రమైన జి.కొండూరులో గురువారం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో జి.కొండూరు 1వ సెగ్మెంట్ నుండి తెలుగుదేశం పార్టీ తరఫున పజ్జురు నాగరాజు పోటీ చేయగా... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వేముల కొండ విష్ణు పోటీ చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎవరికి... వారు "ధూంధాం"గా ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ అభ్యర్థిగా పజ్జురు నాగరాజు మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు గట్టి విశ్వాసంతో ఉన్నారు. పజ్జురు నాగరాజు గెలుపు కోసం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్,,టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జురు రవికుమార్(వెంకయ్య),సహకార సొసైటీ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు... అలాగే టిడిపి యువ నేత బేతపూడి చిన నరసయ్య అలాగే పలువురు టిడిపి నాయకులు నాగరాజు గెలుపు కోసం గట్టిగా కృషి చేశారు. అయినప్పటికీ జి. కొండూరు 1వ సెగ్మెంట్ ఓటర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి వేములకొండ విష్ణుకి పట్టం కట్టారు.పజ్జూరు నాగరాజు పై వేములకొండ విష్ణు 360 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి



వేములకొండ విష్ణు పత్రికా ముఖంగా మాట్లాడుతూ.... మండల వైకాపా నాయకత్వం జడ రాంబాబుకి,వేములకొండ సాంబయ్యకు రాంబాబు కి,తిరుపతిరావు కు, లక్ష్మీ తిరుపతమ్మ కు అలాగే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరునా అభినందనలు. కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పత్రికా ముఖంగా తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్థిగా గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని వేములకొండ విష్ణు తెలిపారు.

నీలాపురం ఎంపీటీసీగా బీజేపీ అభ్యర్థి అమిరెడ్డి మనోహర్ రెడ్డి ఘన విజయం

సమీప ఇండిపెండెంట్ అభ్యర్థిపై 1,814 ఓట్ల భారీ మెజారిటీ దువ్వూరు, నవంబరు07 (ప్రజా జ్యోతి) మండలంలోని నీలాపురం ఎంపీటీసీ స్థానానికి భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి అమిరెడ్డి మనోహర్ రెడ్డి తన సమీప ఇండిపెండెంట్ అభ్యర్థిపై 1,814 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.జమ్మలమడుగు పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపు అనంతరం రిటర్నింగ్ అధికారి (=ా) చేతుల మీదుగా శనివారం అమ్మిరెడ్డి మనోహర్ రెడ్డి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మైదుకూరు అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి ఆరవీటి హరికృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ అమిరెడ్డి మనోహర్ రెడ్డి



మాట్లాడుతూ.. తన విజయానికి సహకరించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మైదుకూరు అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి ఆరవీటి హరికృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు ముఖ్యంగా నీలాపురం ఎంపీటీసీ పరిధిలోని ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరి సహకారంతో నీలాపురం ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఆ రెండు ఎంపిటిసీ స్థానాల్లో ... కూటమి హవా





దువ్వూరు, నవంబరు07(ప్రజా జ్యోతి) మండలంలో మొత్తం 15 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 13 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 13 ఎంపీటీసి కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన రెండు ఎంపీటీసీ స్థానాలల్లో గురువారం జరిగాయిజమ్మలమడుగు పాలిటెక్నిక్ కాలేజ్ లో శనివారం జరిగిన కౌంటింగ్ ఫలితాల్లో.ఈ ఎన్నికల ఫలితాల్లో కూటమి హవా కొనసాగింది.టి.చల్లబసాయి పల్లె ఎంపీటీసీ కూటమి అభ్యర్థి భూమిరెడ్డి పల్లె జయరామిరెడ్డి 1,276 ఓట్ల మెజారిటీ తో గెలు పొందారు.నీలాపురం ఎంపిటిసి కూటమి అభ్యర్థి అమ్మిరెడ్డి మనోహర్ రెడ్డి 1,814 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. అనంతరం రిటర్నింగ్ అధికారి రవి చంద్రబాబు డిక్లరేషన్ పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో సునీత,ఏఆర్ఓ జపహర్ బాబు హాజరయ్యారు.

ఎర్రజెండా కంచుకోటలో మళ్లీ విజయదుందుభి!

కృష్ణవరం ఎంపీటీసీగా సున్నం పున్నమ్మ ఘన విజయం వైఎస్సార్‌సీపీ మద్దతుతో టీడీపీ అభ్యర్థిపై 472 ఓట్ల భారీ ఆధిక్యం

కామ్రేడ్ కందుకూరి మంగరాజు ఆశయాలకు ప్రజల పట్టాభిషేకం ప్రజా పోరాటాలకు దక్కిన గుర్తింపు

పున్నమ్మ గెలుపుతో ఎర్రజెండా శ్రేణుల్లో నూతనోత్సాహం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: కందుకూరి స్వర్ణ

గ్రామాల అభివృద్ధికి అంకితమవుతా: సున్నం పున్నమ్మ







కృష్ణవరం ఎంపీటీసీగా సిపిఐ అభ్యర్థి సున్నం పున్నమ్మ ఘన విజయం



ఏపీ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు కందుకూరి స్వర్ణ

ఎటపాక, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): ఎర్రజెండా కంచుకోటగా పేరొందిన కృష్ణవరంలో మరోసారి కమ్యూనిస్టుల జెండా రెపరెపలాడింది. ఎటపాక మండలం కృష్ణవరం ఎంపీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి సున్నం పున్నమ్మ ఘన విజయం సాధించారు. సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పదం రాధపై 472 ఓట్ల భారీ ఆధిక్యంతో జయకేతనం ఎగురవేశారు. ఈ విజయంతో కృష్ణవరంలో కమ్యూనిస్టుల పట్టును మరోసారి ఓటర్లు చాటిచెప్పారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే సీపీఐ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి, బాణసంచా కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు.

ప్రజా పోరాటాలకు దక్కిన గుర్తింపు: కందుకూరి స్వర్ణ

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ.. కృష్ణవరం ఎంపీటీసీ ఎన్నికల్లో సున్నం పున్నమ్మ సాధించిన విజయం ప్రజా పోరాటాలకు, కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రజలు అందించిన గౌరవమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం సాగిస్తున్న పోరాటాలకు ప్రజలు మరోసారి మద్దతు పలికారని పేర్కొన్నారు. దివంగత కామ్రేడ్ కందుకూరి మంగరాజు ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తున్న పార్టీకి ప్రజలు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పున్నమ్మను భారీ ఆధిక్యంతో గెలిపించిన కృష్ణవరం ఎంపీటీసీ పరిధిలోని ఓటర్లందరికీ, విజయానికి కృషి చేసిన సీపీఐ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి పున్నమ్మ అంకితభావంతో పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజల రుణం తీర్చుకుంటా: సున్నం పున్నమ్మ

నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సున్నం పున్నమ్మ మాట్లాడుతూ.. తనను భారీ ఆధిక్యంతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణవరం ఎంపీటీసీ పరిధిలోని గన్నవరం, కాపుగోంపల్లి, కృష్ణవరం, చింతలచెరువు, భూపతిరావుపేట, అచ్యుతాపురం (కొత్తూరు), గర్భకుంట, కారంవారిగుంపు, గొందిరాజుపేట తదితర గ్రామాల ప్రజలు, మహిళలు, యువత తనపై చూపిన ఆదరాభిమానాలను ఎప్పటికీ మరచిపోలేనన్నారు. ప్రజలు అందించిన ఈ విజయాన్ని పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పున్నమ్మ స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీటి సమస్య నివారణ, మురుగునీటి కాలువల నిర్మాణం, అంతర్గత సిమెంట్ రహదారుల ఏర్పాటు, వీధి దీపాల సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పదవులు, అధికారం కంటే ప్రజల నమ్మకమే తనకు ముఖ్యమని, తనపై ఉంచిన విశ్వాసానికి అభివృద్ధి పనుల ద్వారానే ప్రతిఫలం చూపిస్తానని పున్నమ్మ స్పష్టం చేశారు.

వి.ఆర్.పురం జడ్పీ.టీ.సీ,పై వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలు!..

500 ఓట్ల మెజారిటీతో బంధం విజయలక్ష్మి ఘన విజయం!..

ప్రత్యర్థులకు దీటైన పోటీ ఇచ్చి జడ్పీటీసీ పీఠం కైవసం!..





వరరామచంద్రాపురం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి ప్రతినిధి) వి.ఆర్.పురం,మండల జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బంధం విజయలక్ష్మి ఘన విజయం సాధించారు.తెలుగుదేశం పార్టీ,సీ.పీ.ఎం,పార్టీ, అభ్యర్థులతో హోరాహోరీగా సాగిన పోటీలో 500 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగురవేసి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ విజయంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనఉత్సాహం నెలకొంది.గతంలో సర్పంచ్‌గా,ఐదేళ్లు,ఎం.పీ.టీ.సీ,గా ప్రజాప్రతినిధిగా,పనిచేసిన అనుభవం, బంధం విజయలక్ష్మికి ఈ ఎన్నికల్లో ఎంతగానో కలిసివచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గ్రామస్థాయిలో ప్రజలతో ఉన్న పరిచయాలు, స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలతో నిరంతరం మమేకమయ్యే స్వభావం, కార్యకర్తలతో కలిసిపోయే,మంచి స్వభావం, ఆమెకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఎన్నికల ప్రచార సమయంలో ప్రతి గ్రామంలోనూ, ప్రతీ గడపలోనూ ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. మరో వైపు టీడీపీ, సీపీఎం అభ్యర్థులు సైతం గట్టిపోటీ ఇవ్వడంతో జడ్పీటీసీ ఎన్నికల పోరుఆసక్తికరంగా మారింది. మూడు పార్టీలమధ్య నెలకొన్న పోటీలో చివరకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయలక్ష్మి,500 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం పార్టీ శ్రేణులకు సంతోషాన్ని కలిగించింది. గతంలో నిర్వహించిన స ర్పంచ్, ఎంపీటీసీ బాధ్యతల ద్వారా సంపాదించుకున్న రాజకీయ అనుభవం, ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ విజయానికి ప్రధానబలంగా నిలిచాయని పార్టీనాయకులు అభిప్రాయ పడుతున్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు బంధం విజయలక్ష్మికి అభినందనలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగాకృషి చేయడం, క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించడం విజయానికి దోహద పడిందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలఆదరణకు నిదర్శనంగా అభివర్ణిస్తున్నాయి. జడ్పీటీసీగా ఎన్నికైన బంధం విజయలక్ష్మి మండల అభివృద్ధికి, ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో నెలకొన్న రహదారులు, తాగునీరు, విద్య ,వైద్యం, మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.



ఘనంగా మెహిత్ నందన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





కోవెలకుంట్ల:నవంబర్=07 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో శనివారం సోముల వెంకటేశ్వర రెడ్డి సోమల వనజా రెడ్డి గారి ముద్దుల కుమారుని 4 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమంలో ముందుగా మెహిత్ నందన్ రెడ్డి తాతయ్య సోముల వెంకటరామిరెడ్డి ముద్దుల మనవడిని తో కేక్ కట్ చేయించి కేకును తినిపించడం జరిగినది అనంతరం తన మనవడు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఎదగాలని దీవించారు. పుట్టినరోజుకు హాజ రైనా బంధుమిత్రులు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు భోజనాల అనంతరం కేక్ తినిపించి అక్షంతలు వేసి దీవించారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ వినోద్ కుమార్



బాపట్ల నవంబర్ 7 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి కొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానమనే చీకటిపై జ్ఞానమనే వెలుగు ప్రసరించడానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని కోరారు.అదే సమయంలో టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, చిన్నారుల విషయంలో ప్రత్యేక అప్రమత్తత అవసరమని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రమాదాలకు తావులేకుండా వేడుకలు నిర్వహించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు



బాపట్ల నవంబర్ 07 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా ప్రజలకు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి వెలుగులు ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని, ప్రజల జీవితాల్లో సరికొత్త ఆశలు, ఆశయాలకు నాంది పలకాలని వారు ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచే దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మంత్రులు కోరారు. ఈ పర్వదినం ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరిసేలా చేయాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.బాపట్ల జిల్లా అభివృద్ధి మరింత వేగంగా కొనసాగడంతో పాటు ప్రజల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలు అందించాలని వారు అభిలషించారు. పండుగ సంబరాల వేళ టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సురక్షిత వాతావరణంలో దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.


చొప్పెల్ల--1 ఎంపీటీసీగా జనసేన అభ్యర్థి సూరపురెడ్డి జయలక్ష్మి ఘన విజయం.



ఆలమూరు, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలోని చొప్పెల్ల--1 ఎంపీటీసీ స్థానాన్ని జనసేన పార్టీ కైవసం చేసుకుంది. కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య తల్లి సూరపురెడ్డి జయలక్ష్మి తన సమీప ప్రత్యర్థిపై 737 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.జయలక్ష్మి విజయం సాధించడంతో జనసేన పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు. మండల ఎంపీపీ పదవిని జనసేన పార్టీకి కేటాయించిన నేపథ్యంలో, చొప్పెల్ల--1 ఎంపీటీసీగా విజయం సాధించిన జయలక్ష్మి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.విజయం అనంతరం జయలక్ష్మి మాట్లాడుతూ.. తన విజయానికి సహకరించిన ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, చొప్పెల్ల--1 ప్రాంత అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని జయలక్ష్మి పేర్కొన్నారు.

జి.కొండూరు మండల ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హవా...!!

జడ్పిటిసి టిడిపి కైవసం...!!
16 ఎంపీటీసీల్లో టిడిపికి 13, వైకాపా కి 3...!!



జి.కొండూరు :(సెప్టెంబర్ 07,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):జి.కొండూరు మండలంలో జరిగిన ఎంపీటీసీ... జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాల్లో 13 ఎంపీటీసీ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోగా.... 3 ఎంపీటీసీ స్థానాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అలాగే మండల జడ్పిటిసి స్థానాలను తెలుగుదేశం పార్టీ మండల జడ్పిటిసి గా పోటీ చేసిన వేములకొండ రేవతి చంద్రిక... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ పై 5420 మెజార్టీతో గెలుపొందారు. మొదటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ మధ్య నువ్వా-నేనా అన్నట్లు పోటీ జరిగింది.4 రౌండ్ల తర్వాత తెలుగుదేశం పార్టీ మెజార్టీ కనబరుస్తూ వచ్చింది. జి.కొండూరు 1వ సెగ్మెంట్ ఎంపీటీసీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పజ్జురు నాగరాజు... తన సమీప అభ్యర్థి వేములకొండ విష్ణు పై 360 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అలాగే 2వ సెగ్మెంట్ నుండి వైకాపా అభ్యర్థి కందుల నాగమణి పై... టిడిపి అభ్యర్థి ఉయ్యూరు అనురాధిక 424 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే గడ్డమణుగు సెగ్మెంట్ నుండి వైకాపా అభ్యర్థి షేక్ మీరావలి పై,టిడిపి అభ్యర్థి గుజ్జర్లపూడి సాంబశివరావు 79 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే చేర్వు మాదారం టిడిపి అభ్యర్థి గుగులోతు నాగేశ్వరరావు తన సమీప అభ్యర్థి పై 25 ఓట్ల తేడాతో గెలుపొందగా... గంగినేని సెగ్మెంట్ టిడిపి అభ్యర్థి పగడాల పార్వతి వైకాపా అభ్యర్థి సారమ్మ పై 258 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చెవుటూరు నుండి టిడిపి అభ్యర్థి ఎర్రం శెట్టి జానకి, వైకాపా అభ్యర్థి గూడూరు దివ్య పై 338 ఓట్ల మెజార్టీతో గెలుపొం దారు. అలాగే వెంకటాపురం నుండి వైకాపా అభ్యర్థి గాలంకి రాజేష్,టిడిపి అభ్యర్థి 29 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. అలాగే కుంటముక్కల నుండి టిడిపి అభ్యర్థి సంధిపా ముల జయలక్ష్మి. వైకాపా అభ్యర్థి జమలమ్మ పై 244 ఓట్ల మెజార్టీతో గెలుపొందా రు. అలాగే వెల్లటూరు 1వ సెగ్మెంట్ నుండి జనసేన అభ్యర్థి...వైకాపా అభ్యర్థి మండ గోపి పై గెలుపొందారు. అలాగే 2 వ సెగ్మెంట్ నుండి వెంకటేశ్వరరావు... వైకాపా అభ్యర్థి చిన్నప్ప పై గెలుపొందగా, అలాగే కోడూరు టిడిపి అభ్యర్థి గీత అనిత...సమీప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై గెలుపొందారు. అలాగే కందులపాడు సెగ్మెంట్ నుండి.... టిడిపి అభ్యర్థి చీలవరపు ఉమా, వైకాపా అభ్యర్థి గురుజాడ సుజాత పై 602 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే వెలగలేరు టిడిపి అభ్యర్థి సానం అరుణ, వైకాపా అభ్యర్థి పుట్ట మౌనిక పై 505 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే కట్టుబడిపాలెం టిడిపి అభ్యర్థి బురుసు లక్ష్మణరావు,వైకాపా అభ్యర్థి చెన్నూరి సుబ్బారావు పై గెలుపొందారు. అలాగే కవులూరు 1వ సెగ్మెంట్ నుండి టిడిపి అభ్యర్థి దొప్పల బుచ్చిబాబు...వైకాపా అభ్యర్థి కొండ రాంబాబు పై 632 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే కవులూరు 2 వ సెగ్మెంట్ నుండి వైకాపా అభ్యర్థి బొర్రా బుజ్జి... టిడిపి అభ్యర్థి జమ్ముల శిరీష పై 28 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు....!!

పోడూరు మండలంలో కూటమి ప్రభంజనం



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 7. పాలకొల్లు నియోజకవర్గం ఆచంట నియోజకవర్గాల పరిధిలో ఉన్న పోడూరు మండలంలో జరిగిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ఫలితాల లో కూటమి ప్రభంజనం సృష్టించింది. మండలంలోని 16 గ్రామాలలో 19 ఎంపీటీసీ స్థానాలు ఉండగా తెలుగుదేశం అభ్యర్థులు 12 స్థానంలోనూ జనసేన నాలుగు స్థానాలు బిజెపి ఒక స్థానంలోనూ గెలుపొందగా వైసీపీ ఒక స్థానంలోనూ చేజిక్కించుకుంది పాలకొల్లు నియోజకవర్గం పరిధిలో ఉన్న 8 గ్రామాల వారిగా జిన్నూరు 1. పెనుమత్స విజయ భవాని (టిడిపి) జున్నూరు 2 గుబ్బల శ్రీరామ్ (టిడిపి)వేడంగి 1 యడ్ల మహాలక్ష్మి (జనసేన) వేడంగి 2 కొండేటి మంగతాయారు (జనసేన) పెనుమదం 1 చౌరపల్లి అరుణ దేవి జనసేన పెనుమదం 2 బోసుపాముల నాగమణి (టీడీపీ) కొమ్ముచిక్కాల నాగరాజు బదరీ నారాయణ రాజు (బిజెపి) మట్టపర్రు. యాంద్ర అంజలీదేవి (టీడీపీ) వద్దిపర్రు. శీలం వాసు. (టీడీపీ) ఆచంట నియోజకవర్గం పరిధిలోని 8 స్థానాలలో గ్రామాల వారీగా పోడూరు 1.రుద్రరాజు శ్రీనివాసరాజు(టీడీపీ) పోడూరు 2 దొంగ సూర్య ప్రసాద్ (టిడిపి) పోడూరు 3 కుసుమ కుమారి (టిడిపి)ఎకవిటం 1 గుబ్బల నాగమణి వైసిపి కవిటం 2 తరపట్ల కనకదుర్గ ట(టిడిపి) తూర్పుపాలెం మూడే బుల్లి రాజు (టిడిపి) పండితవిల్లూరు పుట్ల సుబ్రహ్మణ్యం (టిడిపి) జగన్నాధపురం జుత్తుగ వెంకటేశ్వరరావు (పండు) (టిడిపి) గుమ్మలూరు 1 రావి హరీష్ బాబు (జనసేన) గుమ్ములూరు 2.వేంద్ర ధనలక్ష్మి పోడూరు మండలంకు సంబంధించిన లెక్కింపు నరసాపురం వైన్ కాలేజీలో జరగగా ఆయా పార్టీల నాయకులు నర్సాపురం తరలి వెళ్లారు విజయం సాధించిన అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలు అందుకుని నాయకులు కలిసి పాలకొల్లు పరిధిలోని అభ్యర్థులు మంత్రి నిమ్మల రామానాయుడు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. ఆచంట నియోజకవర్గం పరిధిలోని అభ్యర్థులు కూటమి నాయకులతో కలిసి కొమ్ముచిక్కాలలోని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నివాసానికి వెళ్లి అభినందనలు అందుకున్నారు. ఇది ఇలా ఉండగా పోడూరు మండలం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి దాసరి మిస్సమ్మ (టీడీపీ,) రెండవ రౌండ్ లెక్కింపు అయ్యేసరికి వైస్సార్సీపీ అభ్యర్థి పై 5,165 ఓట్ల మెజార్టీలో ఉన్నారు.

కౌతాళంలో చుడి ఉలిగయ్య సునామీ!







:-9,102 ఓట్ల భారీ మెజారిటీతో జెడ్పీటీసీ పీఠం కైవసం!

:- ప్రత్యర్థులకు అందనంత దూరంలో విజయం..

:- కౌతాళంలో మార్మోగిన చుడి ఉలిగయ్య పేరు!

కౌతాళం నవంబర్ 07 ప్రజా జ్యోతి కౌతాళం: మండల రాజకీయాల్లో చుడి ఉలిగయ్య విజయకేతనం ఎగురవేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థిపై ఏకంగా 9,102 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో టీడీపీ కౌతాళం జెడ్పీటీసీ స్థానాన్ని తన ఖాతాలో వేసుకున్నారు.

9,102 టీడీపీ ఓట్ల మెజారిటీ.. రాజకీయాల్లో సంచలనం!

చుడి ఉలిగయ్య సాధించిన ఈ భారీ మెజారిటీ కౌతాళం మండలంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది.ఎన్నికల ఫలితాలతో ఆయన అభిమానులు, కార్యకర్తల్లో ఆనందోత్సా హాలు వెల్లివిరిశాయి. పలువురు నాయకులు, ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

కౌతాళం ప్రజల తీర్పు.. చుడి ఉలిగయ్యకు జైజైలు!

జెడ్పీటీసీ పీఠం చుడి ఉలిగయ్యదే.. 9,102 ఓట్ల మెజారిటీతో ఘన విజయం! అనంతరం ఇంతటి మెజార్టీ ఇచ్చిన కౌతాళం టిడిపి నాయకులకు కార్యకర్తలకు పసుపు సైనికులకు ప్రతి

ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ రేఖపల్లి, ఎం.పి.టి.సి,అభ్యర్థిగా!..

సోడి ధినేషా,ఘన విజయం!..



వరరామచంద్రాపురం,నవంబర్ 7 (ప్రజాజ్యోతి ప్రతినిధి) రేఖపల్లి, ఎం.పి.టి.సి, అభ్యర్థిగా సోడి ధినేషా పోటీచేసి ప్రత్యర్థులను చిత్తుచేసి వై.ఎస్. ఆర్, పార్టీ,ఎం.పి.టి.సి, అభ్యర్థిగా ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా, ఆవె ఎమాట్లాడుతూ రేఖపల్లి, ప్రజలకు, నన్ను ఆశీర్వదించిన ఓటర్లకు వై.కా.పా, మండల పార్టీకి మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, కి,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ పేరు, పేరునా ధన్యవాదాలు తెలియజేశారు .ఈ విజయంతో మీసేవకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఐదేళ్లు సేవకు అవకాశం కల్పించిన రేఖపల్లి ప్రజలకు ఋణపడి ఉంటానని సూచించారు.

దీపావళి వేళ ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు.

భద్రతపై ప్రత్యేక సూచనలు



బాపట్ల నవంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా, సురక్షి తంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు. బాణాసంచా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముంద స్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. బాణాసంచా విక్రయదా రులు తప్ప నిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని, అధికారులు కేటాయించిన ప్రాంతాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు, నీరు, ఇసుక అందుబాటులో ఉంచు కోవాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వ చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు టపాసులు కాల్చే సమయంలో చిన్నారులను తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉంచాలని, నిప్పుత్వరగా అంటుకోని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఇళ్లలోపల, ఆసుపత్రుల పరి సరాల్లో బాణాసంచా కాల్చకూడదని, సగం కాలిన టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయరాదని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా నీటితో నింపిన బకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, పర్యావరణహిత టపాసుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ 8333813228 లేదా 112కు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనసేనపార్టీ అభ్యర్థి కనుగుల హేమలత ఘన విజయం!..



వరరామచంద్రాపురం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి ప్రతినిధి)హోరాహోరీగా సాగిన జీగిగుప్ప, ఎం.పి.టి.సి,ఎన్నికల్లో జనసేన పార్టీ, మండలంలో ఖాతాతెరిచి బోణికొట్టింది.కనుగుల హేమలత, ప్రత్యర్థులను చిత్తు చేసి 212 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో జనసేనపార్టీ మంచి ఊపుమీద కనిపిస్తుంది.మండలంలో సెంట్రా ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిసింది. స్థానిక సంస్థలఎన్నికలకు కొతైనా కార్యకర్తలుగట్టిగా శ్రమించి తెలుగు దేశం పార్టీ స్థానిక నాయకులతో కలిచి పనిచేసి సమిష్టి విజయాన్ని నమోదు చేశామని, జనసేన పార్టీ, మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, వివరించారు.

కొతాళం మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హావా








:-20 ఎంపీటీసీ స్థానాల్లో 18 టీడీపీ కైవసం

:- రెండు ఎంపీటీసీ స్థానాలో కైవసం చేసుకున్న వైసిపి

:- రెండు గ్రామాల్లో ఏకగ్రీవం..

కౌతాళం,నవంబర్ 07 ప్రజా జ్యోతి కౌతాళం మండలంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ మరియు తాజా ఫలితాల సరళిని పరిశీలిస్తే మండలంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది.మొత్తం 22 స్థానాల్లో ఏకంగా 18 ఎంపీటీసీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకొని ప్రత్యర్థులకు గట్టి షాక్ ఇచ్చింది.కూటమి మరియు టీడీపీ శ్రేణుల వ్యూహాత్మక ప్రచారం, క్షేత్రస్థాయిలో పెరిగిన ప్రజాధారణ ఈ ఏకపక్ష విజయానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇమరో రెండు గ్రామాలు ఏకగ్రీవం కౌతాళం మండలంలోని రాజకీయ బలాబలాలను స్పష్టం చేస్తూ మరో రెండు గ్రామాలు పూర్తిగా తెలుగుదేశం పార్టీ పక్షాన ఏకగ్రీవమయ్యాయి. పట్టు సాధించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ,కేవలం రెండు గ్రామాలకే ఆ పార్టీ పరిమితం కావలసి వచ్చింది.ఈ ఫలితాలతో మండల పరిషత్ పీఠాన్ని టీడీపీ దక్కించుకోవడం స్పష్టమవుతోంది.



ఎటపాకలో కూటమికి చుక్కెదురు!

అంచనాలకు అందని విధంగా మారిన గెలుపోటములు

12 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ, వైఎస్సార్‌సీపీకి చెరో నాలుగు

సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ మద్దతుతో వైఎస్సార్‌సీపీ కూటమికి ఏడు స్థానాలు

జెడ్పీటీసీ స్థానాన్ని కూడా కైవసం చేసుకున్న వైఎస్సార్‌సీపీ

4,245 ఓట్ల భారీ మెజారిటీతో కాకా కామేశ్వరి ఘన విజయం



ఎటపాక, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): పోలవరం జిల్లా ఎటపాక మండలంలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఎన్నికల ముందు వెలువడిన అంచనాలకు భిన్నంగా గెలుపోటములు నమోదయ్యాయి. మండలంలోని మొత్తం 12 ఎంపీటీసీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ నాలుగు, వైఎస్సార్‌సీపీ నాలుగు స్థానాలను కైవసం చేసుకున్నాయి. జనసేన, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కో స్థానంలో విజయం సాధించాయి. అయితే సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవడంతో ఆ కూటమి బలం ఏడు ఎంపీటీసీ స్థానాలకు చేరింది. మరోవైపు జెడ్పీటీసీ స్థానాన్ని కూడా వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడంతో మండల రాజకీయాల్లో ఆ పార్టీకి ఊరట లభించింది.

ఎంపీటీసీ స్థానాల వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి

విస్సాపురం ఎంపీటీసీ స్థానంలో సీపీఎం అభ్యర్థి సోండే రామారావు, టీడీపీ అభ్యర్థి పెనుబల్లి సాయిబాబుపై 289 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గుండాల స్థానంలో టీడీపీ అభ్యర్థి వలవల నాగలక్ష్మి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొగ్గ అరుణపై 449 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. రాయణిపేట ఎంపీటీసీ స్థానంలో జనసేన అభ్యర్థి కుర్నేళ్ల సత్యవతి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సునీతపై 79 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎటపాక స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నక్క నరసింహారావు, టీడీపీ అభ్యర్థి శ్రీకాంత్‌పై 450 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. టీ.పీ.వీడు ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి పూసం రాఘవయ్య 90 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. నెల్లిపాక స్థానంలో టీడీపీ అభ్యర్థి నూకల దివ్య, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మయ్యపై 248 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉయిక వెంకటేష్ 39 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. కృష్ణవరం స్థానంలో సీపీఐ అభ్యర్థి సున్నం పున్నమ్మ 472 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. నందిగామ ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి రామదేవి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అనురాధపై 276 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. లక్ష్మీపురం స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంభాల నాగేశ్వరరావు 25 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. కన్నాయిగూడెం ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తేజావత్ కౌసల్య, బీజేపీ అభ్యర్థి సరితపై 1,075 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. చోడవరం ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుండి జెన్నీ 300 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాల ఫలితాలను పార్టీల వారీగా పరిశీలిస్తే టీడీపీ నాలుగు, వైఎస్సార్‌సీపీ నాలుగు స్థానాలను గెలుచుకున్నాయి. జనసేన, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. అయితే సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవడంతో ఆ పార్టీతో కలిపి మొత్తం ఏడు ఎంపీటీసీ స్థానాల బలం ఏర్పడింది. దీంతో ఎంపీటీసీ ఫలితాల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు కూటమి అధిక్యం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



జెడ్పీటీసీ స్థానంలో కాకా కామేశ్వరి ఘన విజయం

ఎటపాక జెడ్పీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాకా కామేశ్వరి ఘన విజయం సాధించారు. ఆమెకు 11,284 ఓట్లు రాగా, స్వతంత్ర అభ్యర్థి పాయం దేవికి 7,039 ఓట్లు వచ్చాయి. మరో స్వతంత్ర అభ్యర్థి ఉబ్బా సుస్మితకు 3,700 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 523 ఓట్లు నమోదయ్యాయి. చెల్లని ఓట్లు 1,132గా నమోదయ్యాయి. సమీప ప్రత్యర్థి పాయం దేవిపై కాకా కామేశ్వరి 4,245 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. మొత్తంగా ఎటపాక మండలంలో ఎంపీటీసీ స్థానాల్లో పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనగా, జెడ్పీటీసీ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎన్నికల ఫలితాలు మండల రాజకీయ సమీకరణాల్లో కొత్త చర్చకు తెరలేపాయి.

డోన్ టిడిపి అభ్యర్థి రేగటి లక్ష్మీ వేదవతి ఘన విజయం




డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 7 నంద్యాల జిల్లా డోన్ మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మోహన్ రెడ్డి కుమార్తె రేగటి లక్ష్మి వేదవతి ,సిపిఐ అభ్యర్థి రాజేశ్వరిపై 23160 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు, జడ్పిటిసి రేగటి లక్ష్మీ వేదవతి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, డోన్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కోట్ల సుజాతమ్మ అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపారు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు శిరస్సు ఉంచి నమస్కరించుతున్నాను అని తెలిపారు, ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా ఏ సమస్య అయినా నాకు తెలిపిన వెంటనే డోన్ తెలుగుదేశం పార్టీ పెద్దలతో,(అధిష్టానంతో) అధికారులతో చర్చించి ప్రజలకు న్యాయం చేస్తానని తెలిపారు, గెలిచిన వెంటనే డోన్ గవర్నమెంట్ ఐటి ఐటిఐ నుండి ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని, సుజాతమును మర్యాదపూర్వకముగా కలిసి వారి ఆశీస్సులు తీసుకొని ఇంటికి బయలుదేరారు,డోన్ మండలంలో మొత్తం ఏడు ఎంపీటీసీలగాను టిడిపి నాలుగు ఎంపీటీసీలు, వైసీపీకి 3 ఎంపీటీసీలు గెలుపొందారు ,ఎలక్షన్స్ అధికారులుతెలిపారు,

---

అనంతగిరి ఎంపీటీ.సీ సెగ్మెట్ నుండిజనసేన పార్టీ అభ్యర్థి మురళి గెలుపు.



అనంతగిరి మండలం. నవంబర్ 7. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం. అనంతగిరి సెగ్మెట్ నుంచి జనసేన పార్టీ నుంచి ఎం.పీ.టీ.సీ అభ్యర్థిగా పోటీ చేసిన చిట్టం మురళి గెలుపొందారు

ఎంపీటీసీ ఫలితాల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం



తాళ్లపూడి, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలంలో ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి మండలంలో మొత్తం 15 ఎంపీటీసీ స్థానాలకు గాను తాడిపూడి గ్రామం ఏకగ్రీవం కాగామిగిలిన 14 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలు జరిగిన 14 స్థానాల్లో కూటమి అభ్యర్థులు 12 స్థానాల్లో, వైసిపి 2 స్థానాల్లో విజయం సాధించారు. దీంతో మండలంలో కూటమిదే మెజారిటీ సాధించింది.ఫలితాలు వెలువడగానే మండలంలో కూటమి శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. పలు గ్రామాల్లో కూటమి నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన అభ్యర్థులు మాట్లాడుతూ తమను గెలిపించిన ప్రజలకు తమ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై, కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకం ఉంచి ఈ విజయాన్ని అందించారని అన్నారు.తమ గ్రామాల అభివృద్ధికే తాము ప్రాధాన్యత ఇస్తామని, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరిస్తామని నూతన అభ్యర్థులు హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.వైసీపీకి రెండు స్థానాల్లో విజయం గజ్జరం, అన్నదేవరపేట సెగ్మెంట్ – 2 ఈ రెండు స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఇంత కూటమి గాలిలోను వైసీపీ తన ఉనికిని చాటుకుంది. ఈ రెండు గ్రామాల్లో వైసీపీ శ్రేణులు కూడా సంబరాలు చేసుకున్నారు. తమను గెలిపించిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు

- దేవనకొండ మండలం టిడిపి జడ్పిటిసిగా డాక్టర్ షేక్ సాధిక ఘనవిజయం.



- 3585 ఓట్ల మెజారిటీతో వైసిపి అభ్యర్థి పై ఘన విజయం
- ఎంబిబిఎస్ చేసి రాజకీయాల్లోకి
- టిడిపి సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్ గారి కోడలిగా రాజకీయాల్లోకి
- తనకు అవకాశం కల్పించిన టిడిపి అధినేత చంద్రబాబు, గారు, మంత్రి నారా లోకేష్ గారు, టిడిపి ఆలూరు ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మేడం గారు, గెలుపు కోసం కృషి చేసిన ప్రతి టిడిపి, కూటమి నాయకుడు, కార్యకర్తలకు, ఓటర్లకు, దేవనకొండ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ షేక్ సాధిక
- దేవనకొండ మండలంలో ఘనంగా సంబరాలు

జై తెలుగుదేశం.. జై చంద్రబాబు గారు.. జై నారా లోకేష్ గారు, జై వైకుంఠం జ్యోతి అక్క గారు.. జై దేవనకొండ..

తాళ్లపూడి జడ్పిటిసి కూటమి అభ్యర్థి కొక్కిరిపాటి అనంతలక్ష్మి ఘన విజయం



తాళ్లపూడి, నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్ తాళ్లపూడి మండల జడ్పీటీసీ స్థానాన్ని కూటమి తరపున జనసేన పార్టీ అభ్యర్థి కొక్కిరి పాటి అనంతలక్ష్మి ఘన విజయం సాధించారు. ఫలితం రాగానే కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

రైతు బాంధవుడు ఆచార్య ఎన్.జి. రంగాకు ఘన నివాళి





చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి 07/11/26 కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ఆధ్వర్యంలో రైతు బాంధవుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, రైతాంగ సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆచార్య ఎన్.జి. రంగ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కె. సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి. రంగ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు రైతాంగ అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూనే రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక పురోగతి కోసం నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు.పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో దేశంలోని రైతుల సమస్యలను సభలో బలంగా వినిపించారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన విక్రయ సదుపాయాలు కల్పించడం, రైతులు ఆర్థికంగా స్వావలంబన సాధించడం కోసం విశేషంగా కృషి చేశారని వివరించారు. రైతుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

పుట్టగొడుగుల పెంపకంపై రెండో రోజు ప్రాయోగిక శిక్షణ

కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా రైతులు, గ్రామీణ యువతకు పుట్టగొడుగుల సాగుపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం కీటక శాస్త్రవేత్త డాక్టర్ వి. శిల్పకళ పాల్గొని పుట్టగొడుగుల పెంపకానికి అవసరమైన ముడి పదార్థాల ఎంపిక, సాగుకు అనువైన గది, వాతావరణ పరిస్థితులు, వరి గడ్డితో పడకల తయారీ, పుట్టగొడుగుల విత్తనం నింపే విధానం, పడకల నిర్వహణ, ఉష్ణోగ్రత, తేమ నియంత్రణ, చీడపీడలు, కలుషితాల నివారణ వంటి అంశాలను వివరించారు.అనంతరం పుట్టగొడుగుల పెంపకంలోని వివిధ దశలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. పాల్గొన్న రైతులు, యువతతో స్వయంగా పడకలు తయారు చేయించి, సాగు విధానంపై ఆచరణాత్మక అనుభవాన్ని కల్పించారు.పుట్టగొడుగుల సాగును తక్కువ స్థలంలో, పరిమిత పెట్టుబడితో చేపట్టి లాభాలు పొందవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలను వినియోగించుకొని అదనపు ఆదాయం పొందేందుకు ఇది మంచి ఉపాధి మార్గమని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ యువత, మహిళలు, రైతులు పుట్టగొడుగుల సాగును చిన్న తరహా స్వయం ఉపాధిగా చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి. మహేష్ బాబు, డాక్టర్ కె. సాయి మహేశ్వరి, డాక్టర్ ఐ. సురేష్ కుమార్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, రైతులు, గ్రామీణ యువత పాల్గొన్నారు.

పొందూరు మండలంలో టీడీపీ హవా.. విజయభేరి మోగించిన అభ్యర్థులు

- జడ్పీటీసీ స్థానంతో పాటు 16 ఎంపీటీసీ స్థానాల్లో 12 కైవసం..
- మండలంలో పసుపు జెండా రెపరెపలు
- తోలాపి , కనిమెట్ట స్థానాల్లో రికౌంటింగ్

పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండలంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు సత్తా చాటుతూ మండలంలో విజయభేరి మోగించారు. జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు ఎంపీటీసీ స్థానాల్లోనూ మెజారిటీ సీట్లను దక్కించుకుని తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు.పొందూరు మండలంలో 21 ఎంపీటీసీ స్థానాల్లో ఐదు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కాగా 16 ఎంపీటీసీ లకు ఎన్నిక నిర్వహించారు. వీటిలో 12 స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుచుకున్నారు. మిగిలిన నాలుగు స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. వాటిలో లోలుగు ఎంపీటీసీ స్థానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. వైసీపీ అభ్యర్థి లోలుగు ధనలక్ష్మీ పై టీడీపీ అభ్యర్థి బలగ రాధా కుమారి 6928 ఓట్లు ఆధిక్యంతో విజయం సాధించారు. జడ్పీటీసీ స్థానంతో పాటు ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ మెజారిటీ సాధించడంతో మండలంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు :

పొందూరు ఎంపీటీసీ -1 గా పి రామకృష్ణ , ఎంపీటీసీ -2 గా అనకాపల్లి లోకేష్, ఎంపీటీసీ -3 గా కాలేపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ 4 గా చిగిలపల్లి రామ్మోహన్ ,రాపాక 2 చింత లక్ష్మీ , గోకర్ణపల్లి సీపాన వెంకట చక్రధర్ నాయుడు , తాడివలస తమ్మినేని రామలక్ష్మి , అచ్చిపోలవలస దుప్పల అనూష ,బురిడి కంచరం వండాన కిరణ్ కుమార్ ,ధర్మపురం అన్నేపు రాము



,దల్లవలస కిలాన హైమావతి ,కింతలి బొడ్డేపల్లి రాధ ,తండ్యాం గుర్రాల సుమంత్ ,వైసీపీ తరుపున లోలుగు లోలుగు జయమ్మ ఘన విజయం సాధించారు.ఈ విజయంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

విజయం సాధించిన వైసీపీ అభ్యర్థులు :

తోలాపి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ వైర్మెన్ దుంపల రామారావు సతీమణి దుంపల జయశ్రీ ,కొంచాడ - గొర్లే శ్రీనివాస్ రావు ,లోలుగు - లోలుగు జయమ్మ ,కనిమెట్ట బొడ్డేపల్లి శంకర రావు విజయం సాధించారు.

రెండు చోట్ల రికౌంటింగ్ :

తోలాపి టీడీపీ అభ్యర్థి పొన్నాడ జగన్నాథ రావు పై వైసీపీ అభ్యర్థి దుంపల జయశ్రీ 29 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కనిమెట్ట జనసేన అభ్యర్థి యతిరాజుల జగన్నాథం పై వైసీపీ అభ్యర్థి బొడ్డేపల్లి శంకర రావు 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించగా, తోలాపి , కనిమెట్ట గ్రామాల్లో అభ్యర్థులు రికౌంటింగ్ కోరారు. దీంతో అధికారులు రికౌంటింగ్ కు అనుమతించారు. రీ కౌంటింగ్ అనంతరం దుంపల జయశ్రీ, బొడ్డేపల్లి శంకర రావు విజయం సాధించినట్లు అధికారులు వెల్లడించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట : సిద్దిపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు, మార్కెట్ యార్డుల దుస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.రాష్ట్రంలో కరువు పరిస్థితుల వల్ల ఒకవైపు దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు కన్నీళ్లు పెడుతుంటే.. మరొకవైపు పండిన కాస్త పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో, ముఖ్యంగా దొడ్డు వడ్లు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, సిద్దిపేట, మెదక్ తదితర జిల్లాల్లో కురుస్తున్న అకాల వర్షాల వల్ల కళ్లాలలో, ఐకేపీ సెంటర్లలో, పీఏసీఎస్ సెంటర్లలో, మార్కెట్ యార్డులలో పోసిన వడ్లు తడిసిపోయి, వరదకు కొట్టుకుపోతున్నాయి.రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ కొనుగోలు కేంద్రానికి కూడా ప్యాడీ క్లీనర్లు గానీ, టార్పాలిన్ కవర్లు గానీ, మాయిశ్చర్ మీటర్లు గానీ చేరలేదు. వడ్లు కొన్న తర్వాత తరలించడానికి అవసరమైన లారీల ట్రాన్స్‌పోర్ట్ టెండర్లు ఇంతవరకు ఫైనల్ చేయలేదు; ఏ గ్రామం వడ్లు ఏ మిల్లుకు వెళ్లాలనే 'మిల్ అలాట్‌మెంట్' కూడా ఇప్పటికీ జరగలేదు.కరువు పరిస్థితుల్లో సన్న వడ్లను ప్రైవేట్ వ్యాపారులు కొంటున్నారు, మరి దొడ్డు వడ్లు పండించిన రైతుల పరిస్థితి ఏమిటి? సివిల్ సప్లైస్ మంత్రి, మార్కెటింగ్ శాఖ మంత్రి అసలు ఏం చేస్తున్నారు? రైతులంటే కనీస పట్టింపు లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టుగా రైతుల పరిస్థితి తయారైంది. రైతు రెండు ఎకరాల్లో నాటు వేస్తే కరువు దెబ్బకు ఎకరం ఎండిపోయింది, మిగిలిన ఎకరంలో పండిన పంటను కూడా ప్రభుత్వం సకాలంలో కొనకపోవడంతో అకాల వర్షాలకు తడిసిపోయి రైతులు ఆగమవుతున్నారు.ప్రభుత్వం తక్షణమే యుద్ధప్రాతిపదికన అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. ట్రాన్స్‌పోర్ట్ టెండర్లు, మిల్ అలాట్‌మెంట్ వెంటనే పూర్తి చేయాలి. రెవెన్యూ, సివిల్ సప్లైస్, డీఆర్డీఏ, కో ఆపరేటివ్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి వెళ్లి రైతులకు



ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పొందూరు జడ్పీటీసీగా టీడీపీ అభ్యర్థి బలగ రాధాకుమారి ఘన విజయం

- ప్రత్యర్థిపై 6,692 ఓట్ల భారీ మెజారిటీ..
- టీడీపీ శ్రేణుల్లో సంబరాలు



పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండల జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బలగ రాధాకుమారి ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో మొదటి నుంచే స్పష్టమైన ఆధిక్యం కనబరిచిన ఆమె, తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి లోలుగు ధనలక్ష్మీ పై 6,692 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. దీంతో పొందూరు మండల జడ్పీటీసీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది.టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు సతీమణి బలగ రాధాకుమారి ఎన్నికల బరిలో నిలిచి ఘన విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ విజయంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు.భారీ మెజారిటీతో విజయం సాధించిన బలగ రాధాకుమారికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

బీజేపీ త్యాగంతోనే టీడీపీ గెలుపు!

కుక్కునూరు,ప్రజా జ్యోతి నవంబర్ 7 : మండలంలో ని మాధవరం ఎంపీటీసీ స్థానంలో కూటమి ధర్మం ఏమైందో అందరికీ తెలిసిపోయింది.కూటమిలో భాగంగా ఆ సీటు బీజేపీకి ఇచ్చి,బీ-ఫామ్ కూడా ఇచ్చారు.కానీ తెలుగుదేశం మాత్రం కూటమి ధర్మాన్ని విస్మరించి మళ్ళీ తన అభ్యర్థికి బీ-ఫామ్ ఇచ్చి బరిలోకి దింపింది.మొదటి నుంచి కూడా టీడీపీదే తప్పు.కూటమిలో భాగంగా బీజేపీకి ఎక్కడా ఎంపీటీసీ సీటు ఇవ్వలేదు.అలా ఇవ్వకపోతేనే బీజేపీ తప్పనిసరి పరిస్థితుల్లో నామినేషన్ వేసింది.బీజేపీకి బీ-ఫామ్ ఇచ్చేటప్పుడు కూడా టీడీపీ అధిష్టానంతో మాట్లాడిన తర్వాతే ఇచ్చారు.అయినా కూడా టీడీపీ మళ్ళీ కొత్తగా బీ-ఫామ్ తెచ్చుకుని పోటీకి దిగింది.ఇద్దరు కూటమి అభ్యర్థులు బరిలో ఉండగా ప్రచారం హోరాహోరీగా సాగింది.బీజేపీ గట్టి పోటీ ఇస్తుండటంతో చివర క్షణంలో బీజేపీ నాయకుల వద్దకు టీడీపీ నాయకులు వచ్చి మీరు వెనక్కి తగ్గాలి అని ఒత్తిడి పెట్టారు. అప్పుడు కూడా "మీరు పొత్తు ధర్మాన్ని విస్మరించారని బీజేపీ ఒక్క మాట కూడా అనలేదు.స్నేహం ఇలాగే కొనసాగాలని,కూటమి చెడకూడదని మంచి మనసుతో బీజేపీ వెనక్కి తగ్గింది.ఇప్పుడు అదే స్థానంలో టీడీపీ గెలిచింది.కానీ ఈ గెలుపు బీజేపీ ఇచ్చిన గెలుపు.అక్కడ గనుక బీజేపీ పోటీ చేసి ఉంటే టీడీపీ ఓడిపోయేది,వైసీపీ గెలిచేది.ఇది పచ్చి నిజం.ఇది టీడీపీ నాయకత్వం గుర్తించాలని,బీజేపీ సహకరించింది కాబట్టే టీడీపీ గెలిచిందని బీజేపీ వర్గాలు అంటున్నారు.

తోలాపి ఎంపీటీసీగా వైఎస్సార్సీపీ అభ్యర్థి దుంపల జయశ్రీ ఘన విజయం



పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండలం తోలాపి గ్రామ ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి దుంపల జయశ్రీ విజయం సాధించారు. ఎన్నికల్లో ఓటర్లు ఆమెకు మద్దతుగా నిలవడంతో ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో తోలాపి గ్రామంలో వైఎస్సార్సీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జయశ్రీకి అభినందనలు తెలిపారు.దుంపల జయశ్రీ భర్త దుంపల రామారావు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) గా కొనసాగుతున్నారు. గతంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ వైర్మన్ గా కూడా పనిచేశారు.వైఎస్సార్సీపీ రాష్ట్ర స్థాయి నాయకత్వంతో ఆయనకు ఉన్న రాజకీయ అనుబంధం, పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర నేపథ్యంలో జయశ్రీ విజయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఎన్నికల్లో ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి ఆమె విజయం నిదర్శనంగా నిలిచింది.

అనంతగిరి మండలంలో 14.ఎం.పీ.టీ.సీ స్థానాలకు 9. ఎం.పీ.టీ.సీ స్థానాలు.ఒక జడ్పీ.టి.సి స్థానం వైయస్సార్ పార్టీ కైవసం. మూడు స్థానాలకే పరిమితమైన తెలుగుదేశం పార్టీ.

పార్టీ అడ్రస్ మండలంలో గల్లంతు.

పార్టీ నిర్ణయాల వలనే ఈ గతి. అనంతగిరి మండలం. నవంబర్ 7. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. రాష్ట్రంలో కూటమి హవా ఉన్నప్పటికీ అరకు నియోజకవర్గం పరిధి అనంతగిరి మండలంలో కూటమి ప్రభుత్వం హవా మచ్చుకైనా కనిపించలేదు కారణాలు అనేకం ఉన్నాయని తప్పక తప్పదు ఒకటి ఎం.పీ.టీ.సీ సీట్లు సర్దుబాటులో పొరపాటు. రెండవది మండల జడ్పిటి.సి స్థానం ఎవరికి కేటాయిస్తున్నారో మండల కమిటీకి. సీనియర్ నాయకులకు తెలియపరచకపోవడం సంప్రదింపులు లేకపోవడం ఇటువంటి ముఖ్యమైన రెండు కారణాల వలన అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ గల్లంతయిందని తెలుస్తుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనేది తెలుగుదేశం పార్టీకి కంచుకోట అలాంటి కంచుకోట బీటల భారీ ముక్కలైంది. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకిమనుగడ ఉండదు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం లో 24.గ్రామపంచాయతీలు ఉండగా 38. వేల మంది ఓటర్లు ఉన్నారు. ఈ వాటర్ లో గాను 14.ఎం.పీ.టీ.సీస్థానాలు కేటాయించారు కేటాయించిన స్థానాలలో వైసిపి పార్టీకి చెందిన 14. మంది ఎం.పీ.టీ.సీ సెగ్మెంట్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు అదేవిధంగా కూటమి పార్టీ నుండి జనసేన పార్టీకి రెండు సీట్లు. బి.జె.పికి రెండు కేటాయించగామిగతా సీట్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పోటీలు ఉన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి పార్టీ 9.ఎం.పీ.టీ.సీ స్థానాలు కైవసం చేసుకోగా మూడు తెలుగుదేశం పార్టీ. రెండు జనసేన పార్టీలు కైవసం చేసుకున్నాయి అదేవిధంగా వైసిపి పార్టీ మండల జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకుని అనంతగిరి మండలంలో జండా ఎగరవేసింది. అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ అడ్రస్ లేకుండా పోయిందని చెప్పక తప్పదు. కంచుకోటగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికలలో ఓటమి పాలు కావడానికి సీట్లు సర్దుబాటులో అవకతవకలు జరగడం వలన పార్టీ క్యాడర్ పార్టీకి పూర్తిస్థాయి సాకారం అందించలేదు. దీంతోఅన్ని స్థానాలు కోల్పోవాల్సి వచ్చింది పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోలేదంటే పార్టీ నాయకత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకుందో ఈ పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. ఏది ఏమైనాప్పటికీ పార్టీకి తీవ్రమైన నష్టం జరిగింది ఈ నష్టాన్ని తిరిగి పొందాలంటే ఈ జన్మకు జరగని పని ఇటువంటి అపారమైన నష్టం వాటిలినందుకు ఎవరు బాధ్యత వహిస్తారు.ఎవరిది బాధ్యత పార్టీ అధిష్టానం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సీట్లు సర్దుబాటుకు సక్రమంగా జరిగి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదని పార్టీ కార్యకర్తలు నాయకులు అంటున్నారు. ముమ్మాటికి ఈ తప్పిదం పార్టీ నాయకత్వమేనని పార్టీ క్యాడర్ చెప్తుంది. గెలిచే వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఇతర పార్టీల నుండి వలస వచ్చిన వ్యక్తులకు టిక్కెట్లు కేటాయించడం వల్ల గోరపరాజయం పార్టీ పొందిందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

బిజినెస్

బంగారం కొంటున్నారా? తస్మాత్ జాగ్రత్త.. యాసిడ్ పరీక్షలోనూ దొరకని కొత్త కల్తీ!



న్యూఢిల్లీ: బంగారం కొనుగోలుదారులు, నగల వ్యాపారులను ఆందోళనకు గురిచేస్తున్న కొత్త తరహా కల్తీ దందా వెలుగులోకి వచ్చింది. బంగారంలో రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి భార లోహాల సన్నని పొడిని కలిపి దాని బరువును కృత్రిమంగా పెంచుతున్నారు. ఈ కల్తీ బంగారం అసలైన బంగారంలా ఉండటమే కాకుండా సాధారణంగా చేసే యాసిడ్ పరీక్ష, టచ్‌స్టోన్(గీటురాయి) పరీక్షల్లోనూ దొరుకడం లేదు. నగలను తయారు చేసేందుకు బంగారాన్ని కరిగించినప్పుడు మాత్రమే అసలు మోసం బయటపడుతున్నది. ఈ కొత్త తరహా కల్తీని మార్కెట్లో 'గోల్డ్ పౌడర్'గా పిలుస్తున్నట్టు వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సరాఫా మార్కెట్లో పనిచేస్తున్న పలువురు నగల తయారీ కళాకారులు బంగారం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇండోర్ సిల్వర్, గోల్డ్ అండ్ జ్యువెలరీ ట్రేడర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించింది. బులియన్ వ్యాపారులు, మధ్యవర్తులు బంగారం కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. 99.50 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం వ్యాపారానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్టు స్థానిక వ్యాపారవర్గాలు తెలిపాయి.

మూడేండ్లుగా భారీ లోహాల కల్తీ ఫిర్యాదులు

రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి లోహాలను బంగారంలో కలుపుతున్నారన్న ఫిర్యాదులు గత రెండు మూడేండ్లుగా వస్తున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. వీటి సాంద్రత ఎక్కువగా ఉండటంతో తక్కువ పరిమాణంలో కలిపినా బంగారం మొత్తం బరువు పెరుగుతుంది. మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ మార్గాల ద్వారా ఈ కల్తీ పదార్థాలు భారత మార్కెట్లకు చేరుతున్నట్టు అనుమానిస్తున్నారు. వీటిని చైనాలో తయారు చేస్తున్నారన్న సందేహాలు కూడా ఉన్నప్పటికీ, వాటి మూలాలపై స్వతంత్రంగా నిర్ధారణ కాలేదు. సాధారణ యాసిడ్, గీటురాయి పరీక్షలతో పాటు పాతతరహా క్యారెట్ పరీక్షా యంత్రాలు కూడా ఈ కల్తీని గుర్తించడంలో విఫలమవుతున్నట్టు వ్యాపారులు చెప్తున్నారు. ఎక్స్రే ఫ్లోరోసెన్స్ (ఎక్స్ఆర్ఎఫ్) పరీక్షలు, ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో బంగారంలోని ఇతర లోహాల ఉనికిని గుర్తించే అవకాశం ఉన్నది. అందువల్ల బంగారం కొనుగోలు, విక్రయాల్లో నాణ్యతా పరీక్షలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఏర్పడింది.

వినియోగదారులు ఏం చేయాలి?

బీఐఎస్ హాల్‌మార్క్ , ఆరు అంకెల గుర్తింపు సంఖ్య ఉన్న నగలనే కొనుగోలు చేయాలి.
బీఐఎస్ కేర్ యాప్‌లో నంబరును నమోదు చేసి నగ వివరాలు, ప్రకటించిన స్వచ్ఛతను పరిశీలించాలి.
నమ్మకమైన నగల దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి.
కొనుగోలు బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి.
అనుమానం ఉంటే పరీక్షా కేంద్రంలో నాణ్యతను పరీక్షించాలి.

దీపావళి బోనస్ వచ్చిందా? ఇలా చేస్తే బెస్ట్!





దీపావళి వస్తుందంటే ఉద్యోగుల్లో ఎక్కడ చూసినా బోనస్‌ల సందడి ఉంటుంది. పండుగ వేళ ఉద్యోగులకు వచ్చే బోనస్ అదనపు ఆనందాన్ని ఇస్తుంది. అయితే చేతికి అందిన ఆ మొత్తాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. పండుగ షాపింగ్ కోసం ఖర్చు చేయాలా? అప్పులు తీర్చాలా? అత్యవసర అవసరాల కోసం పొదుపు చేయాలా? లేక పెట్టుబడులు పెట్టాలా? ఆర్థిక నిపుణుల సూచనల ప్రకారం.. బోనస్‌ను ఒకేసారి ఖర్చు చేయకుండా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, అప్పులు, భవిష్యత్తు అవసరాలను బట్టి విభజించుకోవడం మంచిది.

బోనస్‌ను ఇలా విభజించుకోవచ్చు..

ఎయిర్‌పే మనీ సీఈఓ కుమార్ బినిత్ సూచించిన 20:30:30:20 విధానం ఒక ప్రాథమిక మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. దీని ప్రకారం బోనస్‌లో 20 శాతం పండుగ ఖర్చులకు, 30 శాతం అత్యవసర పొదుపులకు, మరో 30 శాతం అప్పుల చెల్లింపునకు, మిగిలిన 20 శాతం పెట్టుబడులకు కేటాయించవచ్చు. ఉదాహరణకు రూ.50,000 బోనస్ వస్తే.. రూ.10,000 పండుగ ఖర్చులకు, రూ.15,000 అత్యవసర నిధికి, రూ.15,000 అప్పుల చెల్లింపునకు, మరో రూ.10,000 పెట్టుబడులకు వినియోగించవచ్చు.

క్రెడిట్ కార్డు అప్పులుంటే తీర్చేయండి..

బోనస్‌తో పెట్టుబడులు పెట్టే ముందు క్రెడిట్ కార్డు బకాయిలు, అధిక వడ్డీ వ్యక్తిగత రుణాలు ఉంటే వాటిని తగ్గించుకోవడంపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే ఈ రుణాలపై చెల్లించే వడ్డీ భారం ఎక్కువగా ఉంటుంది. మరోవైపు మ్యూచువల్ ఫండ్లు, షేర్లలో వచ్చే రాబడికి ఎలాంటి హామీ ఉండదు. కాబట్టి అధిక వడ్డీ అప్పులను కొనసాగిస్తూ పెట్టుబడులు పెట్టడం కంటే వాటిని ముందుగా క్లియర్ చేయడం ప్రయోజనకరం.

అత్యవసర నిధి తప్పనిసరి

అప్పులు తీర్చడంతోపాటు కనీసం మూడు నుంచి ఆరు నెలల కుటుంబ ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు నెలకు రూ.40,000 ఖర్చు చేసే వ్యక్తి రూ.1.2 లక్షల నుంచి రూ.2.4 లక్షల వరకు అత్యవసర నిధిగా సమకూర్చుకోవాలి. ఉద్యోగ భద్రత తక్కువగా ఉన్నవారు, కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉన్నవారు మరింత మొత్తాన్ని కేటాయించుకోవచ్చు. ఈ డబ్బును సులభంగా ఉపసంహరించుకునే పొదుపు ఖాతా లేదా తగిన ఇతర సురక్షిత మార్గాల్లో ఉంచాలి.

పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్త

అత్యవసర అవసరాలకు సరిపడా డబ్బు పక్కన పెట్టిన తర్వాతే మిగిలిన మొత్తాన్ని పెట్టుబడులకు మళ్లించాలి. స్వల్పకాలిక అవసరాలున్నవారు తక్కువ వ్యవధి డెట్ ఫండ్లను పరిశీలించవచ్చు. దీర్ఘకాలిక లక్ష్యాలున్నవారు తమ రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి వ్యవధిని బట్టి ఇతర పథకాలను ఎంచుకోవచ్చు. అయితే డెట్ మ్యూచువల్ ఫండ్లు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లు కావు. వాటి రాబడికి హామీ ఉండదు. వడ్డీ రేట్లు, క్రెడిట్ రిస్క్ కారణంగా పెట్టుబడి విలువలో మార్పులు రావచ్చు. దీపావళి వస్తుందంటే ఉద్యోగుల్లో ఎక్కడ చూసినా బోనస్‌ల సందడి ఉంటుంది. పండుగ వేళ ఉద్యోగులకు వచ్చే బోనస్ అదనపు ఆనందాన్ని ఇస్తుంది. అయితే చేతికి అందిన ఆ మొత్తాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. పండుగ షాపింగ్ కోసం ఖర్చు చేయాలా? అప్పులు తీర్చాలా? అత్యవసర అవసరాల కోసం పొదుపు చేయాలా? లేక పెట్టుబడులు పెట్టాలా? ఆర్థిక నిపుణుల సూచనల ప్రకారం.. బోనస్‌ను ఒకేసారి ఖర్చు చేయకుండా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, అప్పులు, భవిష్యత్తు అవసరాలను బట్టి విభజించుకోవడం మంచిది.

బోనస్‌ను ఇలా విభజించుకోవచ్చు..

ఎయిర్‌పే మనీ సీఈఓ కుమార్ బినిత్ సూచించిన 20:30:30:20 విధానం ఒక ప్రాథమిక మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. దీని ప్రకారం బోనస్‌లో 20 శాతం పండుగ ఖర్చులకు, 30 శాతం అత్యవసర పొదుపులకు, మరో 30 శాతం అప్పుల చెల్లింపునకు, మిగిలిన 20 శాతం పెట్టుబడులకు కేటాయించవచ్చు. ఉదాహరణకు రూ.50,000 బోనస్ వస్తే.. రూ.10,000 పండుగ ఖర్చులకు, రూ.15,000 అత్యవసర నిధికి, రూ.15,000 అప్పుల చెల్లింపునకు, మరో రూ.10,000 పెట్టుబడులకు వినియోగించవచ్చు.

క్రెడిట్ కార్డు అప్పులుంటే తీర్చేయండి..

బోనస్‌తో పెట్టుబడులు పెట్టే ముందు క్రెడిట్ కార్డు బకాయిలు, అధిక వడ్డీ వ్యక్తిగత రుణాలు ఉంటే వాటిని తగ్గించుకోవడంపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే ఈ రుణాలపై చెల్లించే వడ్డీ భారం ఎక్కువగా ఉంటుంది. మరోవైపు మ్యూచువల్ ఫండ్లు, షేర్లలో వచ్చే రాబడికి ఎలాంటి హామీ ఉండదు. కాబట్టి అధిక వడ్డీ అప్పులను కొనసాగిస్తూ పెట్టుబడులు పెట్టడం కంటే వాటిని ముందుగా క్లియర్ చేయడం ప్రయోజనకరం.

అత్యవసర నిధి తప్పనిసరి

అప్పులు తీర్చడంతోపాటు కనీసం మూడు నుంచి ఆరు నెలల కుటుంబ ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు నెలకు రూ.40,000 ఖర్చు చేసే వ్యక్తి రూ.1.2 లక్షల నుంచి రూ.2.4 లక్షల వరకు అత్యవసర నిధిగా సమకూర్చుకోవాలి. ఉద్యోగ భద్రత తక్కువగా ఉన్నవారు, కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉన్నవారు మరింత మొత్తాన్ని కేటాయించుకోవచ్చు. ఈ డబ్బును సులభంగా ఉపసంహరించుకునే పొదుపు ఖాతా లేదా తగిన ఇతర సురక్షిత మార్గాల్లో ఉంచాలి.

పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్త

అత్యవసర అవసరాలకు సరిపడా డబ్బు పక్కన పెట్టిన తర్వాతే మిగిలిన మొత్తాన్ని పెట్టుబడులకు మళ్లించాలి. స్వల్పకాలిక అవసరాలున్నవారు తక్కువ వ్యవధి డెట్ ఫండ్లను పరిశీలించవచ్చు. దీర్ఘకాలిక లక్ష్యాలున్నవారు తమ రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి వ్యవధిని బట్టి ఇతర పథకాలను ఎంచుకోవచ్చు. అయితే డెట్ మ్యూచువల్ ఫండ్లు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లు కావు. వాటి రాబడికి హామీ ఉండదు. వడ్డీ రేట్లు, క్రెడిట్ రిస్క్ కారణంగా పెట్టుబడి విలువలో మార్పులు రావచ్చు. దీపావళి వస్తుందంటే ఉద్యోగుల్లో ఎక్కడ చూసినా బోనస్‌ల సందడి ఉంటుంది. పండుగ వేళ ఉద్యోగులకు వచ్చే బోనస్ అదనపు ఆనందాన్ని ఇస్తుంది. అయితే చేతికి అందిన ఆ మొత్తాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. పండుగ షాపింగ్ కోసం ఖర్చు చేయాలా? అప్పులు తీర్చాలా? అత్యవసర అవసరాల కోసం పొదుపు చేయాలా? లేక పెట్టుబడులు పెట్టాలా? ఆర్థిక నిపుణుల సూచనల ప్రకారం.. బోనస్‌ను ఒకేసారి ఖర్చు చేయకుండా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, అప్పులు, భవిష్యత్తు అవసరాలను బట్టి విభజించుకోవడం మంచిది.

బోనస్‌ను ఇలా విభజించుకోవచ్చు..

ఎయిర్‌పే మనీ సీఈఓ కుమార్ బినిత్ సూచించిన 20:30:30:20 విధానం ఒక ప్రాథమిక మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. దీని ప్రకారం బోనస్‌లో 20 శాతం పండుగ ఖర్చులకు, 30 శాతం అత్యవసర పొదుపులకు, మరో 30 శాతం అప్పుల చెల్లింపునకు, మిగిలిన 20 శాతం పెట్టుబడులకు కేటాయించవచ్చు. ఉదాహరణకు రూ.50,000 బోనస్ వస్తే.. రూ.10,000 పండుగ ఖర్చులకు, రూ.15,000 అత్యవసర నిధికి, రూ.15,000 అప్పుల చెల్లింపునకు, మరో రూ.10,000 పెట్టుబడులకు వినియోగించవచ్చు.

క్రెడిట్ కార్డు అప్పులుంటే తీర్చేయండి..

బోనస్‌తో పెట్టుబడులు పెట్టే ముందు క్రెడిట్ కార్డు బకాయిలు, అధిక వడ్డీ వ్యక్తిగత రుణాలు ఉంటే వాటిని తగ్గించుకోవడంపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే ఈ రుణాలపై చెల్లించే వడ్డీ భారం ఎక్కువగా ఉంటుంది. మరోవైపు మ్యూచువల్ ఫండ్లు, షేర్లలో వచ్చే రాబడికి ఎలాంటి హామీ ఉండదు. కాబట్టి అధిక వడ్డీ అప్పులను కొనసాగిస్తూ పెట్టుబడులు పెట్టడం కంటే వాటిని ముందుగా క్లియర్ చేయడం ప్రయోజనకరం.

అత్యవసర నిధి తప్పనిసరి

అప్పులు తీర్చడంతోపాటు కనీసం మూడు నుంచి ఆరు నెలల కుటుంబ ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు నెలకు రూ.40,000 ఖర్చు చేసే వ్యక్తి రూ.1.2 లక్షల నుంచి రూ.2.4 లక్షల వరకు అత్యవసర నిధిగా సమకూర్చుకోవాలి. ఉద్యోగ భద్రత తక్కువగా ఉన్నవారు, కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉన్నవారు మరింత మొత్తాన్ని కేటాయించుకోవచ్చు. ఈ డబ్బును సులభంగా ఉపసంహరించుకునే పొదుపు ఖాతా లేదా తగిన ఇతర సురక్షిత మార్గాల్లో ఉంచాలి.

పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్త

అత్యవసర అవసరాలకు సరిపడా డబ్బు పక్కన పెట్టిన తర్వాతే మిగిలిన మొత్తాన్ని పెట్టుబడులకు మళ్లించాలి. స్వల్పకాలిక అవసరాలున్నవారు తక్కువ వ్యవధి డెట్ ఫండ్లను పరిశీలించవచ్చు. దీర్ఘకాలిక లక్ష్యాలున్నవారు తమ రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి వ్యవధిని బట్టి ఇతర పథకాలను ఎంచుకోవచ్చు. అయితే డెట్ మ్యూచువల్ ఫండ్లు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లు కావు. వాటి రాబడికి హామీ ఉండదు. వడ్డీ రేట్లు, క్రెడిట్ రిస్క్ కారణంగా పెట్టుబడి విలువలో మార్పులు రావచ్చు.

రుణాలు లేనివారికి మరింత వెసులుబాటు

ఇప్పటికే అప్పులు తీర్చేసి, తగినంత అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకున్నవారు తమ బోనస్‌లో ఎక్కువ మొత్తాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులకు లేదా భవిష్యత్తు లక్ష్యాలకు కేటాయించవచ్చు. అవసరమైతే పండుగ వేడుకలు, షాపింగ్ కోసం కొంత ఎక్కువ ఖర్చు చేయవచ్చు. మొత్తంగా చెప్పాలంటే.. దీపావళి బోనస్‌ను పూర్తిగా ఖర్చు చేయడం లేదా మొత్తం పెట్టుబడి పెట్టడం రెండూ సరైన నిర్ణయాలు కాకపోవచ్చు. అప్పుల భారం, పొదుపులు, కుటుంబ అవసరాలను బట్టి ప్రణాళిక రూపొందించుకోవాలి. పండుగ ఆనందాన్ని ఆస్వాదిస్తూనే భవిష్యత్తు ఆర్థిక భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. ఇప్పటికే అప్పులు తీర్చేసి, తగినంత అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకున్నవారు తమ బోనస్‌లో ఎక్కువ మొత్తాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులకు లేదా భవిష్యత్తు లక్ష్యాలకు కేటాయించవచ్చు. అవసరమైతే పండుగ వేడుకలు, షాపింగ్ కోసం కొంత ఎక్కువ ఖర్చు చేయవచ్చు. మొత్తంగా చెప్పాలంటే.. దీపావళి బోనస్‌ను పూర్తిగా ఖర్చు చేయడం లేదా మొత్తం పెట్టుబడి పెట్టడం రెండూ సరైన నిర్ణయాలు కాకపోవచ్చు. అప్పుల భారం, పొదుపులు, కుటుంబ అవసరాలను బట్టి ప్రణాళిక రూపొందించుకోవాలి.

కివీస్ ఆశలపై వర్షం నీళ్లు..

డీఎల్ఎస్‌తో భారత్‌కు సిరీస్‌లో రెండో విజయం!

న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల తేడాతో విజయం
డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితం తేల్చిన వర్షం
కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేసిన భారత బౌలర్లు
గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో మెరుపు ప్రదర్శన
ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో భారత్



వర్షం.. వికెట్ల పతనం.. ఉత్కంఠభరిత పోరు! చివరకు దక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో భారత్ విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో శనివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత భారత బౌలర్లు అదరగొట్టి కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేశారు. లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు తడబడినా.. చివర్లో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతి భారత్‌కు విజయాన్ని అందించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను భారత పేసర్లు ఆరంభంలోనే దెబ్బతీశారు. అఖిబ్ నబీ రెండు వికెట్లు తీసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అన్షుల్ కాంబోజ్ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డారిల్ మిచెల్ మాత్రం పట్టుదలగా ఆడాడు. 104 బంతుల్లో 55 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే ప్రయత్నం చేశాడు. గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్ ఎక్కువసేపు నిలవలేకపోయారు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 31 పరుగులతో రాణించాడు. చివరకు 41 ఓవర్లలో కివీస్ 134 పరుగులకు ఆలౌటైంది. గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తాచాటగా.. అఖిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీశారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా.. విరాట్ కోహ్లీ 7 పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23, శ్రేయస్ అయ్యర్ 30 పరుగులు చేసి ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో భారత్ కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన సమయంలో వర్షం మొదలైంది. ఎంతసేపటికీ ఆట తిరిగి ప్రారంభం కాకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. డీఎల్ఎస్ లెక్కల ప్రకారం భారత్ 4 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. చివరి వరకు పోరాడిన కివీస్‌కు నిరాశే ఎదురైంది.

కివీస్‌పై 'కింగ్' కోహ్లీ..
పాంటింగ్ ప్రపంచ రికార్డు బద్దలు!



టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వెల్లింగ్టన్‌లోని సెక్లో బేసిన్ రిజర్వ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను అధిగమించి కివీస్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో 135 పరుగుల లక్ష్య ఛేదనలో కోహ్లీ 7 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు కోహ్లీ, పాంటింగ్ ఇద్దరూ న్యూజిలాండ్‌పై 1,971 పరుగులతో సమంగా ఉన్నారు. తాను ఎదుర్కొన్న రెండో బంతికే బౌండరీ బాదిన కోహ్లీ, పాంటింగ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ ఈ మైలురాయిని 51 మ్యాచ్‌ల్లోని 50 ఇన్నింగ్స్‌లలో చేరుకోగా, విరాట్ కోహ్లీ కేవలం 38 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనత సాధించడం విశేషం. పాంటింగ్ కివీస్‌పై 45.83 సగటుతో 6 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. ప్రస్తుతం కోహ్లీ 1,978 పరుగులతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్‌పై 2,000 వన్డే పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా నిలిచే సువర్ణావకాశం కోహ్లీ ముందుంది. కివీస్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ, పాంటింగ్ తర్వాత సచిన్ టెండూల్కర్ (1,750), కుమార్ సంగక్కర (1,568), సనత్ జయసూర్య (1,519) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో కోహ్లీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు.

స్పోర్ట్స్

రెండో వన్డేలో బ్యాటర్ల కష్టాలు.. పిచ్‌పై కివీస్ స్టార్ బ్యాటర్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత్‌తో రెండో వన్డేలో న్యూజిలాండ్ బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. వెల్లింగ్టన్ పిచ్‌పై బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతోందని కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ తెలిపాడు. ఎప్పుడు ఎంత ఎత్తులో వస్తుందో అంచనా వేయలేకపోయామని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 134 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు సైతం అచితూచి ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడేందుకు ప్రయత్నించామని, అయినా ఆశించిన స్కోరు సాధించలేకపోయామని మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్లతో మాట్లాడుతూ మిచెల్ వివరించాడు. పరుగులు చేయడానికి గ్యాప్‌లు వెతకడం, సింగిల్స్ తీయడం కూడా కష్టంగా మారిందని మిచెల్ తెలిపాడు. డ్రాప్ ఇన్ పిచ్ కావడంతో బంతి బ్యాట్‌కు తగిలిన తర్వాత వేగంగా ఫీల్డర్లను దాటడం లేదని చెప్పాడు. దీంతో స్ట్రైక్ రొటేట్ చేయడం మరింత కష్టమైందని వివరించాడు. న్యూజిలాండ్ 53 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన సమయంలో మిచెల్, శాంట్నర్ జట్టును ఆదుకున్నారు. ఆరో వికెట్‌కు 59 పరుగులు జోడించారు. మిచెల్ 104 బంతుల్లో 55 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన ప్రతిసారీ వికెట్లు కోల్పోవడం జట్టుకు ఇబ్బందిగా మారిందని చెప్పాడు. 134 పరుగుల లక్ష్యం తక్కువేనని మిచెల్ అంగీకరించాడు. అయినప్పటికీ భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో తొలి వికెట్లు త్వరగా పడగొడితే మ్యాచ్‌లో అవకాశాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశాడు. మిడిల్ ఆర్డర్‌ను ఒత్తిడిలోకి నెట్టగలిగితే ఏదైనా జరగొచ్చని పేర్కొన్నాడు.



తొలిసారి కాబోయే భార్యతో సాయి దుర్గాతేజ్.. మెగా హీరో పోస్ట్ వైరల్

మెగా కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. చిరంజీవి మేనల్లుడు, హీరో సాయిదుర్గా తేజ్ కిరణ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నవంబరు 5న హైదరాబాద్‌లోని హిల్టన్ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు. కొణిదెల, అల్లు కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెల, రామ్‌చరణ్, అల్లు అర్జున్, స్నేహారెడ్డి, అల్లు బాబీ, నీలా షా, వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి, వారి కుమారుడు వాయువ్ తేజ్ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలను రామ్ చరణ్‌తో పాటు మెగా హీరోలంతా సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వీరి పెళ్లి విషయం బయటకు తెలిసింది. అయితే సాయిదుర్గా తేజ్ మాత్రం నిశ్చితార్థం రోజు ఎలాంటి ఫోటోలను షేర్ చేయలేదు. దీంతో ఆయన కాబోయే భార్యను ఎలా పరిచయం చేస్తాడా అనే ఆసక్తి మెగా అభిమానుల్లో నెలకొంది. ఎట్టకేలకు నేడు తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ.. 'ఐ లవ్ యూ' అంటూ ఎంగేజ్‌మెంట్‌లో కిరణ్‌తో కలిసి దిగిన ఫోటోని షేర్ చేశాడు. ఇలా సింపుల్ ప్రేమలేఖతో తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. కాగా, కిరణ్, సాయిదుర్గా తేజ్ కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరిద్దరి చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. మొదట్లో స్నేహితులుగా ఉన్న వీరిద్దరు..కొన్నాళ్ల తర్వాత ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

పెళ్లి డేట్ ఫిక్స్..


ఎంగేజ్‌మెంట్ తర్వాత సాయిదుర్గా తేజ్ పెళ్లి డేట్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. తాజాగా పెళ్లి డేట్‌ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 10న హైదరాబాద్‌లో వీరి వివాహం జరగనుంది. ఈ వేడుకకి మెగా ఫ్యామిలీతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.



ఏడేళ్ల తర్వాత తమిళంలో నటిస్తున్నా.. 'ఓం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మమ్ముట్టి!


మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి శుక్రవారం జరిగిన 'ఓం' ప్రీ-రిలీజ్ వేడుకలో తనదైన శైలిలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సినిమా విశేషాలను పంచుకుంటూ సరదాగా, అదే సమయంలో ఆసక్తికరంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'పేరన్బు' చిత్రం తర్వాత సరిగ్గా ఏడేళ్లకు తాను మళ్లీ ఒక తమిళ సినిమా చేస్తున్నానని మమ్ముట్టి తెలిపారు. ఆ సినిమా తర్వాత మరిన్ని మంచి తమిళ ప్రాజెక్ట్‌లు చేయాలని చాలా మందిని అడిగానని, కానీ ఎవరూ తనను పట్టించుకోలేదంటూ ఆయన చమత్కరించారు. అయితే, ఈ 'ఓం' సినిమా మాత్రం తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. సూపర్‌స్టార్ రజనీకాంత్, ధనుష్ వంటి దిగ్గజ నటులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇప్పుడు నా పక్కనే ధనుష్ కొడుకు ఉన్నాడు, వాడు ఎప్పుడు సినిమాల్లోకి వచ్చి నటిస్తాడో నాకైతే తెలియదు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. ఈ చిత్ర కథాంశం గురించి మాట్లాడుతూ.. ఇందులో ఎన్నో వైవిధ్యమైన భావోద్వేగాలు ఉన్నాయని తెలిపారు. సామాన్య ప్రజల జీవితాలతో ముడిపడిన కొండ ప్రాంతపు నేపథ్యం, సాయిపల్లవి పాత్ర, ధనుష్ పాత్ర.. ఇలా ఎన్నో కథలు ఈ చిత్రంలో ఉన్నాయని, అయితే సినిమా కథను మాత్రం తాను ఇప్పుడే పూర్తిగా రివీల్ చేయబోనని స్పష్టం చేశారు. షూటింగ్ అనుభవాలను వివరిస్తూ.. ఈ సినిమా షూటింగ్ కేవలం 45 రోజుల్లో పూర్తవుతుందని మొదట్లో తనకు చెప్పారని, కానీ అది కాస్తా ఆరు నెలలకు పైగా సాగిందని చెప్పారు. ఇందులో స్మగ్లర్ నేపథ్యంలో సాగే ఘట్టాలు ఉండటంతో చాలా వరకు రాత్రిపూటే షూటింగ్ చేయాల్సి వచ్చిందని సరదాగా గుర్తుచేసుకున్నారు. తన ప్రసంగం ఎప్పుడూ సరదాగా నవ్వులు పంచేలా ఉంటుందని, కానీ ఈ సినిమా మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా ఎంతో సీరియస్‌గా ఉంటుందని మమ్ముట్టి తెలిపారు.

2026లోనూ నో రిలీజ్.. మరి ఇంకెప్పుడు?



తెలుగులో చాలామంది హీరోలున్నారు. వీళ్లలో స్టార్ హీరోలని పక్కనబెడితే కొందరు మిడ్ రేంజ్ హీరోలకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణే ఉంది. కానీ అందుకు తగ్గట్లు వాళ్లు సినిమాలు తీయట్లేదు. తీసినా సరే అవి థియేటర్లలో రిలీజ్ కావట్లేదు. అలాంటి ఓ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ హీరో. ఇంతకీ ఈ మూవీ ఏమైంది? రిలీజ్ చేస్తారా చేయరా? స్వామి రారా, కార్తికేయ, ఎక్కడిపోతావు చిన్నవాడ సినిమాలతో హిట్స్ కొట్టిన నిఖిల్.. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే 'స్వయంభు' అనే పాన్ ఇండియా సినిమాని మూడునాలుగేళ్ల క్రితం ప్రకటించాడు. 2023 ఆగస్టులోనే దీని షూటింగ్ మొదలైంది. ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయాయి గానీ సదరు చిత్రం రిలీజ్ జాడలేకుండా పోయింది. ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రికే 'స్వయంభు' రిలీజ్ చేసేస్తామని ప్రమోషన్లతో టీమ్ హడావుడి చేశారు. టీవీ షోల్లో పాల్గొని, పలు ఇంటర్వ్యూలు ఇచ్చారు. కానీ వాయిదా పడింది. వేసవికి వచ్చేస్తామని అన్నారు కానీ అదీ జరగలేదు. తర్వాత నుంచి టీమ్ సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు నవంబరు నెల. మరో 50 రోజుల్లో 2026 పూర్తవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే ఈ ఏడాదిలో రిలీజ్ అసాధ్యం. పోనీ వచ్చే ఏడాది వద్దామనుకుంటే సంక్రాంతి సీజన్ ఇప్పటికే ఫుల్ అయిపోయింది. ఫిబ్రవరి, మార్చి, ఆపై వేసవి బెర్తులు నిండిపోతున్నాయి. మరి 'స్వయంభు' ఎప్పుడొస్తుందో ఏంటో?

'కార్తికేయ 2' హిట్ కాకముందు వరకు నిఖిల్ చేసిన సినిమాలు తెలుగులోనే రిలీజ్ అయ్యేవి. ఎప్పుడైతే ఈ పాన్ ఇండియా గోలలో పడ్డాడో అప్పటినుంచి రెగ్యులర్‌గా కనిపించకుండాపోయాడు. సాధారణ ప్రేక్షకులు చాలామంది ఇతడిని మర్చిపోయారు! 'స్వయంభు' కాకుండా రామ్ చరణ్ నిర్మాతగా 'ద ఇండియన్ హౌస్' అని ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. అది ఉందో లేదో? 'స్వయంభు' రిలీజ్‌తో పాటు తన సినిమాలపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం నిఖిల్‌కి ఎంతైనా ఉంది!



ఈ ఏడాది హ్యాట్రిక్ హిట్స్.. 'సీన్' కలెక్షన్ ఎంత?

ఈ ఏడాది సూర్య నామసంవత్సరంగా సాగుతుంది. ఎందుకంటే వేసవిలో ఓ సినిమాతో, వర్షాకాలంలో మరో మూవీతో.. ఇప్పుడు చలికాలంలో మరో చిత్రంతో వచ్చి వరసగా హిట్స్ కొట్టాడు. మరి లేటెస్ట్‌గా వచ్చిన 'సీన్'కి ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది? తొలిరోజు కలెక్షన్ ఎన్ని కోట్లు వచ్చాయ్? 'ఆవేశం' లాంటి క్రేజీ మూవీ తీసిన దర్శకుడు జీతూ మాధవన్.. హీరో సూర్యతో కలిసి చేసిన తమిళ మూవీ 'సీన్'. నజ్రియా హీరోయిన్ కాగా నస్లేన్ విలన్‌గా చేశాడు. ప్రమోషనల్ కంటెంట్‌తోనే బజ్ వచ్చేలా చేశారు. సినిమా కూడా అందుకు తగ్గట్లే అదిరిపోయింది. అటు తమిళం, ఇటు తెలుగు నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. కామెడీ క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ చిత్రం చాలామందిని అలరిస్తోంది. ఇకపోతే తొలిరోజు ఈ సినిమాకు రూ.19.15 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. తమిళం నుంచి రూ.16.15 కోట్లు రాగా తెలుగు నుంచి రూ.3 కోట్ల మొత్తం రాబట్టినట్లు సమాచారం. ప్రస్తుతానికి టాక్ బాగుంది. దీపావళి సెలవులు కూడా కలిసొచ్చాయి కాబట్టి వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు పెరిగే అవకాశముంది.

'సీన్' విషయానికొస్తే.. క్రైమ్ బ్రాంచ్‌లో డీఎస్పీగా పనిచేసే ప్రేమ్ రాజ్ (సూర్య) తన తెలివి తేటలతో క్లిష్టమైన కేసులను ఈజీగా సాల్వ్ చేస్తుంటాడు. సీరియల్ కిల్లర్ విక్టర్ (టోవినో థామస్)ను అరెస్ట్ చేసిన తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకుంటాడు. అది పెండింగ్‌లో ఉండగానే నగరంలో వరుస హత్యలు జరుగుతుంటాయి. అవన్నీ సీరియల్ కిల్లర్ విక్టర్ చేసిన మర్డర్స్ మాదిరే ఉంటాయి. విక్టర్ జైల్లో ఉంటే బయట ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది మిస్టరీగా మారుతుంది. అదే సమయంలో ప్రేమ్ సంబంధించిన ఓ సంచలన నిజం క్రైమ్ బ్రాంచ్ చీఫ్ స్టీఫెన్‌కి తెలుస్తుంది. దీంతో విక్టర్‌ని ఉద్యోగం నుంచి తప్పిస్తాడు. అయినప్పటికీ సీరియల్ కిల్లర్ కేసుని ప్రేమ్ సవాల్‌గా తీసుకుంటాడు. మాయ(నజ్రియా) సాయంతో ఈ కేసులను విచారిస్తుంటాడు. అసలు ఆ హత్యలు చేస్తున్నదెవరు? ప్రేమ్ ఆ సీరియల్ కిల్లర్‌ని ఎలా పట్టుకున్నాడు? పై అధికారుల దగ్గర ప్రేమ్ దాచిన నిజం ఏంటి? ప్రేమ్‌కు ఉన్న సమస్య ఏంటి? ఈ కేసు విచారణలో ప్రేమ్‌కి మాయ ఎలాంటి సహాయం చేసింది? ఈ కథలో ఈశ్వరన్ (నస్లేన్) పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,